# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 22, మార్చి 2024 | 16 పేజీలు


## గ్రామాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం



2లో...

- పారిశుద్ధ్యం మరింత మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు
- ఇందుకు యూనిసెఫ్ సహకారం తీసుకుంటాం
- తడి, పొడి చెత్త వేరు చేసే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించండి
- బాలికల భద్రతకు పెద్దపీట
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 05 : 04



# మత్స్యశాఖలో అంతా మాయ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వాలు మత్స్యకారులు అభివృద్ధి చెందాలని అనేక విధాలలో పలు పథకాలను ప్రవేశ పెట్టగా సభ్యులకు ఎలాంటి విషయాలు తెలుపకుండా వాటిని పక్కన పెట్టి అక్రమాలకు పాల్పడుతున్న అధికారి తనకు కొందరు వంత పాడడంతో వారి వ్యవహారం మూడు చాపలు ఆరు రొయ్యల వలే సాగుతుంది. గత కొంత కాలం నుండి మత్స్య శాఖ కార్యాలయంలో సోసైటిల ఏర్పాటు, నూతన సభ్యులను తీసుకోవడం మొదలుకోని, చేపలు, రోయ్యల సీడ్స్ (పిల్లలు) తెప్పించడం, చెరువులలో పోయడంలో మాయ, అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, ఇంకా అనేక విషయాలు మత్స్య శాఖలో అంతా మాయ జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

- మత్స్య సహకార సంఘాల ఏర్పాటులో అధికారి ఇష్టారాజ్యం
- పైరవీ కారులకే సంఘాలలో పేర్లు నమోదు
- కరువైన వృతి నైపుణ్య పరీక్షలు
- ఇతర దేశాలలో ఉన్న వారి పేర్లు సొసైటీలలో నమోదు
- రికార్డులలో మాత్రం చేపలు, రోయ్యల సీడ్స్ పంపిణీ
- చెరువులలో కనిపించని చేపలు, రొయ్యలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి

2 లో..



## కన్నుల పండుగగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

- తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- స్వామి వారి నామస్మరణతో మారుమోగిన దేవాలయ ప్రాంగణం
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష
- సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

ధర్మపురి,ప్రభాతవార్త : ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ ప్రాంగణంలోని శేషప్ప వేదికపై గురువారం వైభవంగా నిర్వహించారు.

2 లో..

## చెక్ పోస్టు వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

16 లో..



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సరిహద్దు చెక్ పోస్టుల వద్ద విధుల్లో ఉన్న పోలీసు అధికారులు 24/7 పకడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.

## గర్భిణీల్లో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

సిరిసిల్ల బ్యూరో, మార్చి 21, ప్రభాతవార్త: గర్భిణీల్లో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిపై సబ్ సెంటర్‌ల వారిగా సమీక్ష నిర్వహించారు.

# మత్స్యశాఖలో అంత మాయ

మొదటి పేజి తురువాయి..



జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాల్టిలతో పాటు 20 మండలాలు ఉన్నాయి.కాగా జగిత్యాల జిల్లాలో సుమారు 230 వరకు మత్స్య సహకార సంఘాలు ఉంటాయి. కాగా సంఘం సొసైటిలలో సభ్యులుగా చేరాలనుకున్నవారు గంగపుత్రులు (గుండ్ల) బెస్త, తెనుగువాల్లు (ముదిరాజ్)లు కులస్తులయి ఉండాలి. ఒక్కొక్క సంఘంలో 11 మంది నుండి మొదలు కోని ఎంత మంది వరకైన మత్స్యకారులు సభ్యులుగా ఉండవచ్చు. కాగా జగిత్యాల సహకార సంఘంలో 800 వరకు సభ్యులు ఉన్నారు. కొత్తగా సొసైటి ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబందనల ప్రకారం ఫీజు చెల్లించి సొసైటి లో సభ్యులుగా ఏర్పాటు చేసుకుంటారు, అలాగే సొసైటిలో నూతన సభ్యుని చేర్పించాలంటే సహకార బ్యాంక్‌లో 55 రూపాయల చాలన్ తీసి మత్స్యశాఖ



కార్యాలయంలో అందజేసి సొసైటి తీర్మాణం మేరకు తన పేరు సొసైటిలో నమోదు అవుతుంది. కానీ దానికి విరుద్దంగా సంభందిత అధికారి సొసైటి ఏర్పాటు చేయాలంటే 20 వేల నుండి 50 వేల వరకు డిమాండ్ చేసి ఆ డబ్బులు ఇస్తేనే సొసైటిని రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని, అంతే కాకుండా మహిళ సొసైటిల ఏర్పాటులో కూడ అవినీతి జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. కాగా సహకార సొసైటిలలో నూతన సభ్యులను తీసుకోవాలంటే వారికి వృత్తి నైపుణ్య పరీక్షలు పెట్టి అనగా చెరువులో ఈత కోట్టడం, వలలు వేయడం, మాస్క కట్టడం తదితర వృత్తి నైపుణ్య పరిక్షలు పెట్టిన తరువాతనే వారిని సంఘంలో సభ్యత్వము ఇవ్వాలి.అది కాకుండా ఇష్టమచ్చిన రీతిలో ఎలాంటి పరిక్షలు పెట్టనే సభ్యులను చేర్చుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని సొసైటీలలో సభ్యులుగా చేరిన వారు ఇతర గల్ఫ్ దేశాలలో ఉండగా వారికి ఎలాంటి వృత్తి నైపుణ్య పరిక్షలు పెట్టకుండానే సభ్యులుగా చేర్చుకున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా సభ్యులుగా చేర్చినందుకు సంభందిత అధికారి అందినకాడికి దండు కుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా సంభందిత అధికారి ఉదాహరణకు రాయపట్నంలో సొసైటి ఏర్పాటు చేసుకోవాలంటే, మిటింగ్ పెట్టాలనుకుంటే ఇతర దూర ప్రాంతాలలో మిటింగులు పెట్టి పని పూర్తి చేసుకుంటున్నాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా సొసైటీల, సభ్యుల మద్య గోడవలు సృష్టిస్తున్నట్లు పేర్కొంటున్నారు. అలాగే ప్రతి సంవత్సరం చేరువులలో చేప పిల్లలు, రోయ్య పిల్లలు లక్షలలో తెప్పించి నట్లు రికార్డులలో చూపి చేరువులలో వేయిలలో మాత్రమే సీడ్స్ వేస్తున్నారని లువురు అరోపిస్తున్నారు.చేప , రోయ్య పిల్లలు పెద్ద పైజులని చెప్పి చిన్న సైజు పిల్లలను తెస్తున్నారని, ప్రతి సంవత్సరం చేప, రోయ్యల సీడ్స్ లో 20 శాతం కూడ చేరువులలో పోయడం లేదని రికార్డులలో నమోదు చేసి డబ్బులు దండు కుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా సొసైటీ సభ్యుల పేరు మీద వచ్చిన టివిఎస్ వాహనాలు, ట్రేలు, వలలు, సంభందిత సభ్యులకు ఇవ్వకుండా ఇతరులకు అందజేస్తున్నట్లు వాటి విషయమై అడిగిన వారిని కార్యాలయంలో దభాయిస్తున్నట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా సభ్యులు అనేక మంది నిరక్షరాసులు కావడం ప్రభుత్వ పథకాలు, సబ్సిడిలపై పూర్తి అవగాహన తెలువకపోడం వారి అమయకత్వాన్ని ఆసరగా చేసుకోని డబ్బులు దండుకోవడం సంభందిత అధికారికి ఎంతవరకు సమంజసమని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంభందిత ఉన్నత అధికారులు మత్స్య శాఖ లో జరుగుతున్న వ్యవహారం పై పత్యేక దృష్టి పెట్టి గంగపుత్రులు (గుండ్ల) బెస్త, తెనుగువాల్లు (ముదిరాజ్)లు ఆర్థికంగా నష్టపోకుండా చూడాలని సొసైటీల సభ్యులు కోరుతున్నారు.ఇట్టి విషయమై మత్స్యశాఖ అధికారి దామోదర్‌ను వివరణ కోరగా సొసైటీలలో సభ్యునిగా చేర్చడానికి వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని,ఎవరైనా ధరఖాస్తు చేసుకుంటే నూతన సొసైటీలను ఏర్పాటు చేస్తున్నామని,చేపలు,రొయ్యల సీడ్స్ చెరువులలో పోయడానికి తెచ్చినప్పుడు ఒకసారి పదివేల చాప పిల్లలు,మరోసారి నలబై వేల పిల్లలు ఇలా వస్తాయని,అందులో ఎన్ని ఉంటాయో వాటి సంఖ్య అటు ఇటు ఉంటుందని,రికార్డులో నమోదు చేసిన విధంగా అవసరం ఉన్న చేపలను, రొయ్యలను చెరువులలో పోస్తున్నామన్నారు.

# గ్రామాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

మొదటి పేజి తురువాయి..

ఇందుకు పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపడుతున్న యూనిసెఫ్ కార్యక్రమాలపై గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యూనిసెఫ్ ప్రతినిధుల బృందంతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను కలెక్టర్‌కు అందించారు. గ్రామాల్లో పారిశుధ్య పనుల నిర్వహణకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని వారు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులకు భద్రత కోసం భీమా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పారు. ఆయా కార్యక్రమాలు గ్రామాలకు మరింత చేరువయ్యేలా యూనిసెఫ్ సహకారం తీసుకుంటామని తెలిపారు. ఆ సంస్థ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసే అంశంపై ప్రజలకు విస్తృతంగా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తపల్లి, చొప్పదండి మున్సిపాలిటీల్లో తడి, పొడి చెత్త వేరు చేసే అంశంపై యూనిసెఫ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాలికలకు భద్రత కల్పించడంతో పాటు ఆత్మస్థైరం పెంచేలా ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నదని, బాలికలు ధైర్యంతో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఆపద సమయంలో అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. రానున్న రోజుల్లో యూనిసెఫ్ సంస్థ గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఆ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. జిల్లాలో పచ్చదనం పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు యూనిసెఫ్ సంస్థ సహకారం కూడా అవసరమని చెప్పారు. అంతకుముందు యూనిసెఫ్ ప్రతినిధుల బృందం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జోగయ్య పల్లెను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. యూనిసెఫ్ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. పనులు బాగా చేపట్టారని అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో యూనిసెఫ్ ఢిల్లీ ప్రతినిధి కౌశికి బెనర్జ, వాష్ స్పెషలిస్ట్ అరలికట్టి వెంకటేశ్, సిపిఓ మురళీకృష్ణ, కొండవీటి పనింద్ర, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి, డిసిపిఓ శాంత, సఖి అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి, రోహిణి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల్లో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిపై సబ్ సెంటర్‌ల వారిగా సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు, క్షయ, థైరాయిడ్ వ్యాది బాదితుల గుర్తింపు తదితర అంశాలను ఎఎన్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎంత మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఫిబ్రవరిలో 22 ప్రభుత్వ, 5 ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మార్చిలో ఇప్పటి వరకు 23 ప్రభుత్వ, 3 ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీ అయినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఎన్‌ఎంలు వారి ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్బవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్బవతుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రసవాలన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ కేసులకు అధిక ప్రాదాన్యతనిచ్చి , బాధిత గర్భిణీలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకురావాలని సూచించారు. రక్తహీనత లోపాన్ని నివారించేందుకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకునేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని పెర్కోన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. హైరిస్క్ కేసులు చూసేందుకు నోడల్ అధికారిని నియమించాలని ఆ గర్భిణీలకు వైద్యం, మందులు, కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు. ప్రతి గర్భిణీకి హిమోగ్లోబిన్, హచ్ఐవీ, హపటైటిస్, బ్లడ్‌గ్రూప్, థైరాయిడ్ పరీక్షలు తప్పని సరిగా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే మానసిక ఒత్తిడి ఇతర ఇబ్బందులు పడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు. గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా కృషి చేసిన ఇల్లంతకుంట మెడికల్ ఆఫీసర్,ఎఎన్‌ఎంలు, వైద్య సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, ఉప వైద్యాదికారి డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమ, నయిమ్ జహ, మెడికల్ ఆఫీసర్ శరణ్య తదితరులున్నారు.





# కన్నుల పండుగగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

మొదటి పేజి తురువాయి..

కార్యక్రమంలో భాగంగా సాయంత్రం వేళలో శ్రీ యోగ,ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్లతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూలమాలతో అలంకరించి శేషప్ప కళావేదికపై ఏర్పాటు చేసిన వేదికపై ఆశీసులను చేశారు.అనంతరం వేద పండితులు,అర్చకులు వేదమంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి గోదూలి ముహూర్తాన స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.అంతకుముందే స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దేవాలయానికి చేరుకోవడంతో దేవాలయమంతా భక్తులతో నిండిపోయింది.

**పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు స్వామివారి కళ్యాణం కోసం పట్టు వస్త్రాలు అందించారు. భక్తులు స్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించేందుకు దేవస్థానం ప్రాంగణంలో ఎల్ఈడి స్కీన్‌లను ఏర్పాటు చేశారు.వేలాది మంది భక్తులు పాల్గొనడంతో స్వామివార్ల నామస్మరణంతో దేవాలయం అంతా మారుమోగింది. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు,పోలీస్ సిబ్బంది బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,దేవస్థానం ఈవో శ్రీనివాస్,తహశీల్దార్ కృష్ణచైతన్య,మున్సిపల్ కమిషనర్ సంగి సత్తమ్మ,దేవస్థానం అభివృద్ది కమిటీ చైర్మన్,జక్కు రవీంధర్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,ధర్మపురి,బుగ్గారం,జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,బాదినేని రాజేంధర్,బుగ్గారం ఎంపిపి బాదినేని రాజమణి,దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

బ్రహోత్సవాల్లో భాగంగా ధర్మపురి లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో నిర్వహించే స్వామివారి కళ్యాణం కోసం,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష గురువారం ప్రభుత్వ పక్షాన పట్టు వస్త్రాలు తలంబ్రాలను తీసుకువచ్చారు.కలెక్టర్‌స్థానిక ఇసుక స్తంభం వద్దకు చేరుకోగా దేవస్థానం అధికారులు,అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు.ఇసుక స్తంభం నుండి కలెక్టర్ పట్టు వస్త్రాలు,తలంబ్రాలు పట్టుకొని దేవాలయంలోకి ఊరేగింపుగా వెళ్లారు.అనంతరం స్వామివారి కళ్యాణం కోసం వాటిని దేవస్థానం అర్చకులకు అందించారు.తదుపరి దేవాలయంలోని అన్ని ఆలయాలకు దర్శించుకున్నారు.దర్శనం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యం కోసం క్షేత్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే గోదావరి తీరాన భక్తులు స్నానం ఆచరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని,మున్సిపల్ కార్యాలయం ఆవరణలో విచారణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని,వైద్య కేంద్రాలు,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.కలెక్టర్ వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు,ఆర్డీవో పులి మధుసూదన్,తహశీల్దార్ కృష్ణచైతన్య,దేవస్థానం ఈవో శ్రీనివాస్ తదితరులున్నారు.



## అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి,ప్రభాతవార్త : బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు స్థానిక వర్తకులు,వ్యాపారులు,భక్తుల సహకారంతో ఓల్డ్ టిటిడి కళ్యాణమండపంలో గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని,దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు భోజనం చేయడానికి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అనేది చాలా పుణ్య కార్యక్రమమని అన్నారు.అలాగే అన్నదాన కార్యక్రమం కోసం తన వంతుగా రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకుల ఆకస్మిక తనిఖీ

**నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉండాలి**

**తక్షణమే పైప్‌లైన్ లీకేజిల రిపేర్లు**

**మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని తాగునీటి ట్యాంకులను మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.త్రాగునీరు ట్యాంకు వద్ద అపరిశుభ్రంగా ఉన్న వాటిని లీకేజిలను పరిశీలించి రిపేర్ చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అధికారులను కోరగా అప్పటికప్పుడు పైప్‌లైన్ గత 25 సంవత్సరం క్రితం నిర్మాణం చేపట్టగా అవి నేడు లీకేజిలతో ఉందని వెంటనే మరమ్మత్తులు చేపట్టి సమస్య పరిష్కరించారు.పట్టణ ప్రజలకు నిత్యం అందించే తాగునీటి ట్యాంకులను 15 రోజుల కొకసారి శుభ్రపరచాలని సూచించారు.అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సిసి రోడ్డు,డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని వినతి



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని 6వ వార్డు గోవింద్‌పల్లి గౌతమ హైస్కూల్ ఎదురుగా వీధుల్లో సిసి రోడ్డు,డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌లకు వర్డు 9వ వార్డు ప్రజలు వినతిపత్రాన్ని అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా వార్డులో సిసి రోడ్డు,డ్రైనేజి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని ఎన్ని సార్లు చెప్పిన నాయకులు పట్టించుకోవడం లేదని విన్నవించుకున్నారు.వార్డులో తాత్కాలికంగా ఇంకుడు గుంత నిర్మించినప్పటికీ అవినిండి పోయి మురుగునీరు బయటికి రావడంతో దుర్వాసన సమస్యతో ఇబ్బందులు త్వరగా సమస్యల పరిష్కరించాలని చైర్‌పర్సన్‌కు తెలిపారు.

## డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలని చైర్‌పర్సన్‌కు వినతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలో గల 25వ వార్డులోని ఎల్‌ఎల్ గార్డెన్స్ వెనుక డ్రైనేజి అస్తవ్యస్తంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు చైర్‌పర్సన్‌కు డ్రైనేజి సరిగ్గా లేక దుర్వాసనకు గురవున్నామని,అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని వార్డు ప్రజలు తెలిపారు.వార్డులో దోమల బెడద ఉందని,వర్షాకాలంలో ఇండ్లలోకి వర్షపు నీరు ఇచ్చి ఇండ్లు మునిగిపోతున్నాయని వచ్చే వర్షాకాలం లోపు మా సమస్య పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌లకు వార్డు ప్రజలు వెల్లడించారు.

## ఘనంగా చెన్నకేశవస్వామి రథోత్సవం



మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెల్ది గ్రామంలో చెన్నకేశవస్వామి రథోత్సవం దేవాలయ కమిటీ చైర్మన్ విశ్వనాథచారి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో బలిహారం, పూర్ణహుతి ప్రత్యేక పూజలు చేశారు. రంగురంగుల పువ్వులతో రథాన్ని అందంగా అలంకరించి చెన్నకేశవస్వామిని ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథం లాగేందుకు పోటీపడ్డారు. అనంతరం జాతర కార్యక్రమంలో నిర్వహించారు. సాయంత్రం వేళ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి చెన్నకేశవస్వామి నాగవెల్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వివాహం చేసుకొని సంతానం కలగని దంపతులు ప్రత్యేక పూజలు చేస్తే, చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులతో దంపతులకు సంతానం కలుగుతుందని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతోమంది దంపతులు దేవాలయంలో చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు, పూలదండల కార్యక్రమం నిర్వహించిన వారికి స్వామివారి ఆశీస్సులతో సంతానం కలిగిందని చాలమంది దంపతులు నమ్మకంతో చెబుతున్నారు. ఒకే మండపంపై శ్రీచెన్నకేశవస్వామి ఆలయం గ్రామంలో ఉండడం తెలంగాణలోనే అరుదైన విశేషం అంటున్నారు. ఈకార్యక్రమంలో కమిటీ చైర్మన్ చల్లూరి విశ్వనాథచారి, ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కోల రమేష్, కోశాధికారి గంప చంద్రమొగిలి, కార్యవర్గం సభ్యులు నగునూరి ప్రవీణ్‌కుమార్, వీరగోని వరలక్ష్మి, బాలసాని భాగ్యలక్ష్మి, ఏలగందుల రామకృష్ణ, పప్పు మొండయ్య, పప్పు లక్ష్మయ్య, పినమల్ల కొమురయ్య, గడమల్ల నర్సింగం, తగరపు రమేష్, ననుమాల ప్రభాకర్, పప్పు సత్తయ్య, గ్రామ నాయకులు కిషన్‌రావు, బాబురావు, కోల వీరేశం, శ్రీనివాస్, ననుమాల రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

### -ఆలయంలో అన్నదానం

మండల పరిధిలోని వెల్ది గ్రామంలో శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వెల్ది గ్రామానికి చెందిన ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, బత్తిని మంగశ్రీనివాస్‌గౌడ్, పోలు సుమశ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ చల్లూరి విశ్వనాథచారి, తుమ్మల కవిత ఈశ్వర్‌రెడ్డి, జక్కుల పద్మశంకర్‌గౌడ్, ననుమాల దేవేందర్, బత్తిని కవిత ఎల్లయ్యగౌడ్, దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## నేడు టిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రెండు గంటలకు టిఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలిగేడు ఎంపీపీ తానువర్తి స్రవంతిమోహన్‌రావు,టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిని తెలిపారు. ఈ సమావేశానికి టిఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు హాజరవుతున్నారని టిఆర్‌ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

### 26వ సారి పాత్రికేయుడి రక్తదానం



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు గుర్రం చంద్రశేఖర్ 26వ సారి రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ మహిళ ప్రాణాలు కాపాడారు.బీర్‌పూర్‌కు చెందిన దండ్ల వెంకటమ్మకు అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో పాత్రికేయుడు గుర్రం చంద్రశేఖర్ రక్తదానం చేశాడు.ఈ సందర్భంగా పాత్రికేయులు ఎన్నం కిషన్‌రెడ్డి,తిరునగరి శ్రీనివాస్,ధ్యావర సంజీవరాజు, గుండేటి రాజు,గాజుల శ్రీనివాస్,రవీందర్‌రావు,కాంతారావు,కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ ఆకుల నాగరాజు,తదితరులు చంద్రశేఖర్‌ను అభినందించారు.

## పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.గురువారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగా పూర్,వంజరిపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకుని,డప్పు చప్పుల్ల మధ్యలో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్న అని అన్నారు ఎమ్మెల్యే.వెంట బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన,అక్షరాభ్యాసం



గొల్లపల్లి,ప్రభాతవార్త : మండలంలోని దమ్మ న్నపేట, వెనుగుమట్ల గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్‌లో భాగంగా సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన, అక్షరా భ్యాసం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు,ఆకు కూరలు తీసుకోవడం వల్ల రక్తహీనతను దూరం చెయ్యవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, శ్యామలత, శాంత,సెంక్రటరీ రజిత, పంచా యతీ కార్యదర్శి మహేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ లక్ష్మణ్,ఆశ వర్కర్ లత,జమున,శాంత,గ్రామస్తులు,గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

# మార్పు కోసం ఓటేశారు.. మార్పు వచ్చిందా : నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

## రాబోయే ఎంపీ ఎన్నికల్లో తనను గెలుపించాలి



కోరుట్ల/ మెట్‌పల్లి, ప్రభాతవార్త

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని మార్పు కోసం ఓటేశారని.. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏమైనా మార్పు వచ్చిందా అని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో, మెట్‌పల్లిలోని విజిత్ రెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పట్టణ, మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమారం మండలం దేశాయిపేట్ గ్రామం తన అమ్మమ్మ ఊరని, తాను నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. గతంలో గెలిచిన ఎంపీ అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, రైతులకు చేసింది ఏమి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులకు మేలు చేసింది ఇద ్దరే ముఖ్యమ ంత్రులు ఒకటి వైఎస్సార్, రెండవది కేసీఆర్‌యని కొనియాడారు. అరవింద్‌ను రైతులను మభ్యపెట్టి పసుపు బోర్డు తెస్తానని ఓట్లు వేయించుకున్నాడని, పసుపు బోర్డు ఏమందని ప్రశ్నించారు. పసుపు ధర పెంచింది నేనేనని అరవింద్‌కు చెప్పుకుంటున్నాడని, ప్రొడక్షన్ తగ్గితే రేట్ ఆటోమిటిక్‌గా పెరుగుతుందని అరవింద్ వల్ల పెరుగలేదన్నారు. రైతుల సంక్షేమ కోసం ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ వెళ్లి పోరాటం చేశారని గుర్తు చేశారు. 5సంవత్సరాల పాటూ అధికారంలో ఉన్న ఎంపీ అరవింద్ నియోజకవర్గ ప్రజలను, రైతులను వంచించారన్నారు. 4వందల సీట్లు వస్తాయని చెప్పుకుంటున్న మోదీ తెలంగాణలో ఉన్న 10సీట్లు ఎందుకన్నారు. ఇటీవల జగిత్యాలకు వచ్చిన ప్రధాని మోదీ సభలో అన్ని అబద్ధాలు చెప్పి మళ్లీ ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారన్నారు. తాను ఎంపీగా గెలిస్తే సమస్యలు ఉన్న చోటుకే వచ్చి పరిష్కరిస్తానని, హంగు, అర్భాటం లేకుండా ఎంపీగా గెలుస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఎంతో మంది పార్టీలోకి వచ్చారన్నారు. నియోజకవర్గంలో పోలీసులు బీఆర్ఎ స్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని, అన్యాయంగా ఇబ్బందులకు గురి చేస్తే వదలిపెట్టమన్నారు. పెద్దాపూర్ గ్రామంలో కార్యకర్తను ఇబ్బంది పడితే వెంటనే పోలీసు స్టేషన్‌కు వెళ్లి చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. అబద్ధాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు వంద రోజుల్లో నెరవేరుస్తామని తెలిపారని, హామీలు ఏమయ్యాయన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మహిళల మధ్య చిచ్చుపెట్టారన్నారు. కవిత అరెస్ట్ వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధానమంత్రి మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాలున్నారని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు గద్దె నెక్కారని, కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలు, రైతుల సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తి న్యాయం చేసుందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ ఉంటుందన్నారు.

### రైతాంగ సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు : ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

### – తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతాంగ సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ఒక్క రోజైనా జై తెలంగాణ అనడం లేదన్నారు. అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తానని, రైతుబంధ్ ఇస్తానని, 24గంటల కరెంట్ ఇస్తానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను, రైతులను మోసం చేశారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రతి సంవత్సరం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గంలో తనపై అరవింద్‌ను గెలిపించుకునేందుకు అమిత్‌షా వచ్చినా గెలువలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పార్టీలు మారే తత్వం ఉందని, వంద శాతం బీజేపీ మనిషని బీజేపీలో చేరడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలుపించుకొని తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందామన్నారు. అనంతరం జడ్పీచైర్మెన్ దావ వసంత, మాజీ ఎమె ్మల్యే ్య కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, తెలంగాణ జాతిపిత కేసీఆర్‌యని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సాకుగా చెబుతూ కేసీఆర్ ప్రతిష్టను దించాలని చూస్తున్నారన్నారు. చిన్న రిపేర్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ వినియోగ ంలోకి వస్తుందని, రిపేర్ చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. మూడు నెలల కాంగ్రెస్ పాలన శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తలుపులు తెరిచామని చెప్పుకుంటున్నారని, దొంగ వ్యాపారాలు చేసే వారే పార్టీలు మారుతారనన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడీ దాడులు చేయించి ఎన్నికల ముందు ఎమె ్మల్సీ కవితను అరెస్ట్ చేయించారన్నారు. సిద్ధాంతాలు లేని పార్టీలు కులమతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, వారి మాటలను నమ్మకుండా నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి గోవర్ధన్‌రెడ్డికి నియోజకవర్గంలో లక్ష ఓట్లు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, చైర్మెన్ అన్నం అనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, రైతు సంఘం అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, యూత్

# కోరుట్ల వార్త

రాయకల్, మేడిపల్లి, కథలాపూర్

## రూ. 3లక్షల పట్టివేత



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల గురువారం తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నియామవళికి విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా ద్విచక్రవాహనంలో తరలిస్తున్న రూ. 3లక్షలు పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ నగదును పోలీసు స్టేషన్‌కు తరలి ంచారు.

## ఎమ్మెల్సీకి కాంగ్రెస్ నాయకుల సన్మానం



ఇబ్రహీంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:-

పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ఆయన నివాసంలో గురువారం సన్మానించారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్, కిషన్ కాగ్రెంస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, సల్ల సునీల్, ముక్కెర శ్రీనివాస్, రెబ్బాటి రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతవరణంలో వినియోగించుకోవాలి



సిఐ రఘుపతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పార్లమెంటు ఎన్ని కలను స్వేచ్ఛయుత వాతవరణంలో వి నియోగించుకోనేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పట్టణ సిఐ రఘుపతి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ పట్టణ సిఐ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అదేశాల మేరకు ఓటు వినియోగదారులకు భరోసా కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్,పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికి పోలీసులు ఎల్లవేళాల తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి పట్టణంలోని పలు వార్డులలో కవాత్తు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా పట్టణ పరిధిలో అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు సమస్యలను పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సంబందించిన సమస్యలు పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ డబ్బులు వ్యక్తిగత ఖాతలో జమ చేయాలని సిఐటియు నాయకులు కోడం రమణ మున్సిపల్ కమిషనర్ లావణ్యకు వినతి పత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రెండు నెలల క్రింద పాలకవర్గం,కమిషనర్ మార్చి నెల వరకు పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇవ్వడం జరిగిందని అన్నారు. సమస్యలు పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. పెంచిన ప్రభుత్వ వేతనం 1000రుపాయాలు అమలు చేయాలని అన్నారు.మున్సిపల్ నుండి ఐడెంట్ కార్డులు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు తదితరుల పాల్గొన్నారు



## ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంతలు తప్పనిసరి నిర్మించుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ లావణ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కోత్త ఇంటి నిర్మాణంలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ లావణ్య సూచించారు. గురువారం భవన నిర్మాణ మేస్త్రిలు, లైసెన్సుడ్ ఇంజనీర్లతో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ పనులు చేస్తున్న మేస్త్రిలు ఇంకుడు గుంతలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిచో భవన నిర్మాణం యజమానులకు ప్రభుత్వ అదేశాల ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు.ఇంకుడ గుంతలపై భవన యజమానులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : రైతులకు 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ వెంటనే అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం బిసి సంక్షేమ సంఘం సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని,2 లక్షల రూపాయల రుణమాఫీ ఎందుకు అమలు చేయాలని అన్నారు.జగిత్యాల జిల్లాలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని,ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని,పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల తక్షణమే సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు భరోసా కింద ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున సాయం అందించాలని,కౌలు రైతులకు సైతం సాయం అందించాల్సి ఒదేనని,రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని పంటల భీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎన్నికల పేరుతో ఆపే ప్రయత్నం చేయొద్దని ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకొని సాయం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ



సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి,రాష్ట్ర యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్,బిసి నాయకులు,తిరుపురం శ్రవణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణోత్సవం

**వేలాదిమంది తరలివచ్చిన భక్తులు**

ధర్మపురి,ప్రభాతవార్త : ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ ప్రాంగణంలోని శేషప్ప వేదికపై గురువారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం వేళలో శ్రీ యోగ,ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్లతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూలమాలతో అలంకరించి శేషప్ప కళావేదికపై ఏర్పాటు చేసిన వేదికపై ఆశీసులను చేశారు. అనంతరం వేద పండితులు,అర్చకులు వేద మంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గోదూలి ముహూర్తాన స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని



వైభవంగా నిర్వహించారు.అంతకుముందే స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దేవాలయానికి చేరుకోవడంతో దేవాలయమంతా భక్తులతో నిండిపోయింది.రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు స్వామివారి కళ్యాణం కోసం పట్టు వస్త్రాలు అందించారు.భక్తులు స్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించేందుకు దేవస్థానం ప్రాంగణంలో ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు.వేలాది మంది భక్తులు పాల్గొనడంతో స్వామివార్ల నామస్మరణంతో దేవాలయం అంతా మారుమోగింది.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,దేవస్థానం ఈవో శ్రీనివాస్,తహశీల్దార్ కృష్ణచైతన్య,మున్సిపల్ కమిషనర్ సంగి సత్తమ్మ,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్,జక్కు రవీంధర్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,ధర్మపురి,బుగ్గారం,జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,బాదినేని రాజేంధర్,బుగ్గారం ఎంపిపి బాదినేని రాజమణి,దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి ఎల్లమ్మ పట్నాలకు ప్రభుత్వ విప్,మాజీ మంత్రి హాజరు



ఎండపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా నిర్విరామంగా నిర్వహిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుకా ఎల్లమ్మ బోనాల,పట్నాల దైవ కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ నేత,ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,బిఆర్ఎస్ పార్టీ నేత,డబుల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి,కొప్పుల ఈశ్వర్ కూడా వేరు వేరు సమయాల్లో శ్రీమాత దేవిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.వీరు ఇరువురు నేతలకి దప్పుల చప్పుళ్లతో గౌడ కుల నేతలు,గౌడ కుల పురుష,మహిళలు ఇరు పార్టీల నేతలు స్వాగతం,సుస్వాగతాలతో ఆహ్వానించారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు,ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు గుండేటి జితేంధర్‌రెడ్డి,ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ గాజుల విజయ్‌గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్,వెల్గటూర్ యువజన కాంగ్రెస్ పార్టీ వూదరి రమేష్,ఎస్సీ సెల్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు వడుకాపురం రవి,ఎండపల్లి మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్,ఎండపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు తోడేటి రాజయ్య, ఉపాధ్యాక్షుడు బొంగాని సత్తయ్య,రవి,తోడేటి బాలలింగం, మల్లయ్య, బూరగడ్డ శ్రీనివాస్,గెల్లు శ్రీనివాస్,మహ్మద్ అభి,జితేంధర్, శ్రీనివాస్, నస్పూరి మల్లేశం,మండలంలోని కాంగ్రెస్‌నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ నుంచి ఉమ్మడి వెల్గటూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు కునమల్ల లక్ష్మిలింగయ్య,కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రియాజ్,వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏలేటి కృష్ణారెడ్డి,ఎండపల్లి మండలాధ్యాక్షుడు సింహాచలం జగన్,ఎండపల్లి మండల కేంద్రం తాజా మాజీ సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి,ఉపసర్పంచ్ మైలారపు సతీష్,రాజారాంపల్లి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు గాజుల మల్లేశం,వడిదం నేతలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాలకు జియో ట్యాగింగ్ చేయాలని కేంద్రం ఆదేశాలు పాటించాలి

**సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్**



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : ప్రభుత్వ ప్రైవేట్ వృద్ధాశ్రమాలన్ని జియో ట్యాగింగ్ చేయాలని కేంద్రం ప్రభుత్వం ఆదేశించిన మేరకు రాష్ట్ర వయోవృద్ధుల శాఖ తగుచర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న,కనీస సదుపాయాలు లేకుండా వృదాశ్రమాలు నడుపుతున్న ప్రైవేట్ సంస్థలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని దేశవ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులు మేరకు వృద్ధాశ్రమాలకు జియో ట్యాపింగ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు.ప్రజా రవాణా,కనీస మౌలిక సదుపాయాలున్న ప్రాంతాల్లోనే వృద్ధాశ్రమాలను నెలకొల్పాలని,ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు నిరంతర వైద్య పరీక్షలు తప్పనిసరి చేయాలని ఆ విధి విధానాల్లో కేంద్రం స్పష్టం చేసిందని హరి అశోక్‌కుమార్ వివరిస్తూ అందకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వయోధికుల సంక్షేమ శాఖ తగు పకడ్బంధీ చర్యలు చేపట్టి వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్న వృద్ధులకు సౌకర్యాలు అందేట్లు చూడాలని హరి అశోక్‌కుమార్ కోరారు.

# జగిత్యాల వార్త

**జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం**

## మున్నూరుకాపు జగిత్యాల టౌన్ ఎన్నికలు జరపాలి

**జిల్లా అధ్యక్షుడికి ఉపాధ్యాక్షుడు చిట్ల రవీంధర్ విజ్ఞప్తి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కాల పరిమితి ముగిసిన జగిత్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం ఎన్నికలు వెంటనే జరపాలని సంఘ పట్టణ ఉపాధ్యాక్షులు చిట్ల రవీంధర్ జిల్లా కమిటీని కోరారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేంధర్,ప్రధానకార్యదర్శికి గురువారం చిట్ల రవీంధర్ లేఖ రాసారు.రెండు సంవత్సరాలు కాల పరిమితి కోసం టౌన్ సంఘం ఎన్నికలు జరిగాయని 4 ఏళ్లైన ఎన్నికలు జరపడం లేదని రవీంధర్ పేర్కొన్నారు.వెంటనే జిల్లా కమిటీ జోక్యం చేసుకొని జగిత్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

## జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వినోద్‌కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేయడం జరిగింది.

## సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

**చైర్‌పర్సన్ జ్యోతిని సన్మానించిన ఆలయ కమిటీ**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : సాయిబాబా ఆలయంలో గురువారం జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నియామకమైన సందర్భంగా జ్యోతిలక్ష్మణ్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ చుక్క నవీన్, సాయిబాబా మందిరం,చైర్మన్ బల్మూరి సతీష్‌కుమార్,నాగుల కిషన్‌గౌడ్,వైస్ చైర్మన్ మారాకైలాసం,కోశాధికారి రాంకిషన్‌రావు,కళాశ్రీ గుండేటి రాజు,కంచి కిషన్,కడాలి రామకృష్ణ,తౌటు రామచంద్రం, అడువాల శ్రీనివాస్ తదితరులున్నారు.

## తాటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో నుండి బిఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి గంగాధర్,50 మంది యువత మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందన్న,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్, మాజీ సర్పంచ్ గంగాధర్,శీలం సురేంధర్,ఎంపిటిసి భూమారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్,నవీన్,పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

<u>పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త:</u>

పశువులకు అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ ఇన్చార్జ్ డాక్టర్ ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్ కోరారు. గరువారం దూపహాడ్ ,పొట్లపాడ్ గ్రామాలలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 190 పశువులకు టీకాలను అందించినట్లు తెలిపారు. వైరస్ వల్ల వచ్చే ఈ వ్యాధి టీకాలతో మాత్రమే నివారణ ఉటుందని, రైతులు ఈ ఉచిత టీకాల పంపిణి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ శ్రీనివాస్ రెడ్డి జెవిఓ స్వరూప్, గోపాలమిత్రలు సైదయ్య, మహబూబ్ అలీ, సైదులు, వెంకన్న, నగేష్, సిబ్బంది జుబేర్‌ఖాన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాదిహామి కూలీలకు 200రోజుల పనులు కల్పించాలి

<u>పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త:</u>

జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులులేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాదిహామి పనులు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడడం, ఎస్సారెస్పి కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడా బోర్లు బావులు ఉన్న దగ్గరే వరి పంట సాగు చేశారని, వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంఅలో కూలీలను ఆదుకునేందుకు 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాది పని కల్పించి ఆదుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం



వెంటనే తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, ఉపాదికూలీలు మంజుల, నీలిమ, కవిత, ఉపేంద్ర, వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకోవాలి

## ఎంపిపి నెమ్మాది భిక్షం

<u>పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త:</u>

గ్రామాలలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి నెమ్మాది భిక్షం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు ,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. నాగులపహాడ్ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, ఇటీవల ఈ ప్రదేశంలో ఓ రైతుకూడా మరణించడం జరిగిందని, సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంవల్లనే ప్రాణ నష్టం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ఎంపిపి బిక్షం కల్పించుకొని దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు సూచించారు. అన్ని మండల కార్యాలయాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఆయుర్వేద ఆసుపత్రిలో సమయపాలన పాటిస్తూ సకాలంలో ఉండి అధికారులు ప్రజలకు సేవలు



అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గార్లపాటి సింగారెడ్డి, ఎంపిడివో జె. వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్‌మందడి మహేందర్, పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరామ్‌రెడ్డి, ఎంపివో నరేష్, ఏవో కృష్ణసందీప్‌ఎంఈవో రవి, ఎపిఎం అజయ్ నాయక్, ఏపివో రవి, ఆయా శాఖల ఏఈలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపులను ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

<u>హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 21 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసి సీజనల్ వ్యాధుల నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆ యన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు, మూడు నెలలనుండి విష జ్వరాలు, కీళ్లనొప్పులు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం, వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు పెట్టి గ్రామాలలో విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు అధికారులకు ఏ మాత్రం పట్టనట్లుగా ఉంటున్నారని విమర్శించారు. డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామాలలో విస్తరించిన జ్వరాలను అదుపు చేసేందుకు ఏదో ఒక గ్రామంలోహెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి రోగుల నుండి బ్లడ్ తీసుకొని పోవడమే తప్ప తిరిగి రోగుల వద్దకు రిపోర్ట్‌లు మాత్రం చేరే పరిస్థితి లేదన్నారు. డాక్టర్లు అనుసరిస్తున్న నిర్లక్ష్యం మూలంగా ప్రజలకు ప్రభుత్వ హాస్పటల్ మీద నమ్మకం లేక ప్రైవేట్ హాస్పటల్స్‌లో చూపించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యానికి డబ్బులు లేక కొన్నిచోట్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రెండు, మూడు రోజులు హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి విష జ్వరాలు, కీళ్లనొప్పులను అరికట్టే ప్రయత్నం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.. మండల కమిటి సభ్యులు చందాల భిక్షం, మేగడ రాములు, వెంకటయ్య, కాల్వ వెంకటేశ్వర్లు, మా ధవరావు, గోపి, కోటేశ్వరరావు,



# మెట్‌పల్లి వార్త

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

<u>పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో స్మశానవాటిక వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నుండి రూ. 5లక్షల నిధులు మంజూరు కావడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఈ నిధులు రావడానికి సహకరించిన మాజి మంత్రి ,పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరపంగి కోండలు, దుర్గయ్య, సోమయ్య, వీరయ్య, లింగయ్య, వెంకన్న, నాగరాజు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగు నీటి సమస్య రాకుండా చేయాలి

## తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

<u>నూతనకల్,21మార్చి,ప్రభాతవార్త:</u>



వేసవికాలం సమీపించినందున గ్రామాలలో త్రాగునీటి సమస్యలు రాకుండా చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తాగునీటికి సంబందించిన బోర్లను, హ్యాండ్ పంప్‌లను పరిశీలించి గ్రామాలలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, ఆర్ఐ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

<u>మేళ్లచెరువు మార్చి 21 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకీసేవ ఉత్సవములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడిసేవలు, విశేష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## ముగిసిన శీతాకాల సేవా శిబిరం

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో వారం రోజులుగా చేపట్టిన శీతాకాల శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షమయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్యలు వాలంటీర్లకు ప్రశంసపత్రాలు అందజేసి మాట్లాడారు. పచ్చదం, పరిశుభ్రత విద్యవైద్య ఆరోగ్యం ఓటు మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఐక్యూకో-ఆర్డినేటర్ రామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పి.ప్రాన్సిస్, ఎగ్జామిషన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శైలజ, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చారి తదితరులు పాల్గొన్నారు.




## పిఏసిఎస్ పాలకవర్గం సమావేశం

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 21 ప్రభాతవార్త*

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘంలో గురువారం పిఏసిఎస్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల30న జరిగే తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య 1వ సర్వసభ్య సమావేశానికి బూరుగడ్డ పిఏసిఎస్ సంఘం ప్రతినిధిగా సంఘ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లును పంపించడానికి సంఘ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

## ఇందుగుల గ్రామాన్ని సందర్శించిన డిఎం, హెచ్ఓ కొండల్‌రావు

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో గత మూడు నెలలుగా జ్వరల బారినపడి ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు గురువారం గ్రామాన్ని సందర్శించారు. కలుషిత నీరు త్రాగకుండా సురక్షితమైన నీటిని సేవించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమలనుంచి రక్షణ పొందాలన్నారు. వేసవిలో ఎండల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాంగ ఉండాలని సూచించారు.

## చిరుధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం

*త్రిపురారం,21మార్చి,ప్రభాతవార్త:*



ప్రస్తుత సమాజంలో కలుషితమైన ,కాలుష్యమైన ఆహార పదార్థాల విని యోగంవల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని వాటిని అధిగమించేందుకు చిరుధాన్యాల వినియోగం పెంచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదా బేగం అన్నారు. పోషణ్ పక్షోత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు,బాలింతలు ,చిన్నారులు ,కిశోర బాలికలతో పాటు మహిళలందరూ వయసుతో సంబంధం లేకుండా సేంద్రీయ సాగుద్వారా లభించే చిరుధాన్యాల వినియోగాన్ని పెంచి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. అనంతరం ప్రీస్కూల్ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రమీల,ఉన్నారు.

## రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*త్రిపురారం,21మార్చి,ప్రభాతవార్త:*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23న ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ తెలిపారు.గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలన్నారు.ఆమె వెంట ఇంచార్జ్ ఎంపిడివో కోడిరెక్క రాజేందర్,సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## రూ.3,04,327 నగదు పట్టివేత

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున తన సిబ్బందితో కలిసి నందిపహాడ్ బైపాస్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా బైక్‌పై వెళ్తున్న వ్యక్తి వద్ద మూడు లక్షల నాలుగు వేల మూడువందల ఇరువై ఏడు రూపాయలు పట్టుబడినట్లు తెలిపారు. డబ్బు తరలింపుకు సంబంధించిన సరైన ఆధారాలు లేని కారణంగా నగదు సీజ్ చేసి జిల్లా ట్రెజరీకి తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. అయన వెంట ఎస్ఐ రాంబాబు, సిబ్బంది బిటినాయక్‌లున్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా కంతుల శంకర్

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ 10వ వార్డుకు చెందిన కంతుల శంకర్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గురువారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేస్తానని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిని గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. నిరంతరం పార్టీ కోసం క్రియాశీలగా పనిచేస్తానని చెప్పారు.

## 102 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

బుధవారం ఉదయం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు చొల్లగూడెం స్టేజి వద్ద డీసీ ఎం నెం టీఎస్ 08 యుబీ 5124 వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా పీడీఎస్ బియ్యం 211 తెల్లాబస్తాలు, 102 క్వింటాలు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారు జ్యోతి, శాలిగౌరారం ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో పట్టుకొని అట్టి బియ్యంను, డీసీఎంను సీజ్ చేసి నిందితులైన కుర్మెల్లి నరేష్, కట్ట ప్రవీణ్‌లపై 6ఏ కేసు, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. పట్టుబడిన బియ్యంను ఎంఎల్ఎస్ పాయింట్ నకిరేకల్ ఇంచార్జి ఆర్ సైదులుకు తగు భద్రత నిమిత్తం అప్పగించనైనది అని తెలిపారు.



## బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు మ ంత్రిప్రగడ సుందర రావు, ఒట్టికూటి అంజయ్యలు గురువారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. అన్ని పదవులకు ఉపసంహరణ అనంతరం ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినందున బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు వారు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మరోసారి సాముల రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా గ్ర వెంకటేష్‌నాయక్, కోశాధికారిగా బాణోతు సురేష్‌కుమార్, లైబ్రరీ కార్యదర్శిగా చిత్రం విశ్వనాధం, కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, గొట్టె ప్రశాంత్, రామినేని వెంకటేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ని కల అధికారులు రాఘవరావు, అంజయ్యలు ప్రకటించారు. ఎన్నిక కాబడిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల నియమావళి అమలు చేయాలి ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల సిబ్బంది బిఎల్వోలు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావు కోరారు. గురువారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాల బిఎల్వోలు అధికారుల సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పిడబ్ల్యూడి ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను గుర్తించి వారికి దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, రూట్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహం బంధువులకు అప్పగింత

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

ఈనెల 20న మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో లారీ ఢీకొని మృతి చెందిన వృద్ధురాలి వివరాలు గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు వెల్లడించారు. ఎస్ఐ నరేస్ తెలిపిన ప్రకారం..దేవులపల్లి లక్ష్మమ్మ(65)కి సంతానం లేక పట్టణ సమీపంలోని రాంనగర్‌బంధం వద్ద ఉన్న మేనకోడలు నిరసనమెట్ల మట్టమ్మ వద్ద ఉంటుంది. బుధవారం గూడూరు గ్రామంలో జరిగే పూజలో పాల్గొనేందుకు రోడ్డు దాటుతూ లారీ ఢీకొని మరణించింది. గురువారం మృతురాలి బంధువైన మట్టమ్మ గుర్తించగా మృతదేహాన్ని అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 31 లీటర్ల నాటుసారా స్వాధీనం

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామసమీపంలో గురువారం 31 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఐలాపురం దారిలో వాహన తనిఖీలు చేస్తుండగా గ్రామానికి చెందిన భూక్యాశావత్ హన్మేన్ ఆటోలు నాటుసారా తరలిస్తు పట్టుబడ్డాడరని, సారాతో పాటు ఆటో సీజ్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు రాఘవేంద్ర, ఎల్.లావణ్య, సిబ్బంది శ్రీవాణి, లతీఫ్‌లున్నారు.

# ఆపరేషన్ అవిశ్వాసం ను సక్సెస్ చేసిన ఇనుముల కు సన్మానం

**- అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టి కొత్త పాలకవర్గం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మంథని మాజీ ఉపసర్పంచ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్‌ను మంథని మున్సిపల్ నూతన చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సన్మానించారు. గురువారం హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నూతక పాలకమండలి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ బిఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకరావటంతో పాటు పాతపాలకవర్గంపైన అవిశ్వాస తీర్మాణం నుండి కొత్త పాలకవర్గం ఎన్నిక వరకు దాదాపు 50రోజుల పాటు కష్టపడి తమ ఎన్నికకు పూర్తిస్థాయిలో సహకరించారని ఆమె అన్నారు. అదేవిధంగా మంథని మున్సిపల్ నూతన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నికకు అధిష్టానం ఆదేశం మేరకు సక్సెస్ చేసిన ఇనుముల సతీష్‌ను మంత్రి శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం ఇనుముల సతీష్‌ను మంత్రి సమక్షంలో సన్మానించారు. తమ ఎన్నికకు సతీష్‌కు పూర్తి స్థాయిలో సహకారం అందించిన శ్రీరంభట్ల శ్రీనివాస్, ముస్కుల లోకేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డిలకు నూతన చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో
# పాల్గొన్న డైరెక్టర్, జిఎం దంపతులు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమాలలో వాస్తు పూజా, నిత్యహవనము, సుదర్శన హోమం, యాజమానులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద గోష్టి, అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సుదర్శన హోమం,పూజా కార్యక్రమాల్లో డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్, వారి సతీమణి కల్యాణి శ్రీనివాస్ దంపతులు, ఏరియా జిఎం ఎల్.వి.సూర్యనారాయణ మాలతి దంపతులు, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు శ్రీ జగన్నాథ ఆచార్యులు, మధుసూదనాచార్యులు, భాను ప్రసాదాచార్యుల బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉద్యోగులపై నిండుగా ఉండి సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి ఉత్పాదకత సాధించి ఉద్యోగులు సుబిక్షంగా ఉండాలని, స్వామివారిని డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్‌పా ఎన్‌వికె శ్రీనివాస్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, విజయ దంపతులు, జెఇ సివిల్ రాధాకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఆర్జీ 2 ఏరియా ఇతర అధికారులు, ఉద్యోగులు, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలోని అశేషమైన స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

# అనుమానిత లావాదేవిలపై దృష్టి పెట్టాలి



**- అదనపు కలెక్టర్ గౌతమి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో బ్యాంక్ ల పరిధిలో అనుమానిత లావాదేవిలపై దృష్టి పెట్టాలని బ్యాంకు అధికారులకు అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కండక్ట్‌లో భాగంగా బ్యాంకుల కో ఆర్డినేటర్లతో జిల్లా సమీకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ గౌతమి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు నుండి పది లక్షల నగదు తీసుకున్న ఖాతలో జమ వేసిన వారి వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమాచారం అందించాలని ఆదేశించారు. 10లక్షల కంటే ఎక్కువ జమ అయిన వారి వివరాలు అందజేయాలని అన్నారు. ఆర్జీజీఎస్ ద్వారా ఒకేసారి ఎక్కువ ఖాతాలకు డబ్బులు బదిలీ చేసిన సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులు ప్రత్యేక ఖాత తీసుకోవాలని అన్ని లావాదేవీలు అదే ఖాత నుంచి చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు అనుచరుల ఖాతలపై దృష్టి పెట్టాలని బ్యాంకుల కో ఆర్డినేటర్లకు సూచించారు. ఏటిఎంలు బ్యాంకులకు నగదు తరలించే ముందు వాహనం నంబర్ వెళ్లే పూర్తి వివరాలు పక్కగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళిని బ్యాంకు అధికారులు తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎల్డీఎం మల్లికార్జున్, బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుంచి రక్షణ కోసం షీ టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారని తెలిపారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పని లేదని, డయల్ 100 వాట్సప్, క్యూఆర్ కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. మహిళలు, పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీమ్స్ ప్రతి రోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుందని, నిరంతరం నిఘా ఉంటుందని అన్నారు. గత వారం రోజులుగా ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సైకిల్‌పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవ్ టీజింగ్ చేస్తున్న 12 మందిని ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని వారి వద్ద నుంచి ఏడు మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకొని వారందరిపై పెద్దపల్లి, మంచిర్యాల, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడంజరిగిందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీటీం నెంబర్ 6303923700కు ఫోన్ చేసి, వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. వెంటనే అందుబాటులో ఉంటుందని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.

# ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతోపాటు రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని, బ్లూకోల్ట్ టీమ్‌లు 24గంటల పాటు ముమ్మరంగా గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరూ విధిగా సందర్శించి, ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలని అన్నారు. పోలీస్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను తరుచూ పర్యటిస్తూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతోపాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని అన్నారు. ఎస్పీ వెంట సిఐ సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతోపాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాల పరిసరాలపై పోలీసులతోపాటు, ఇన్విజిలేటర్లు దృష్టి పెట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి సెల్‌ఫోన్, ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్టీపీసీ మజీద్ హల్సియాలో గురువారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని పండగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థులకు ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో హర్యానాకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎస్ఎఫ్‌వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్‌లో కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు కే.హావిష్ తేజ, ఎ.విహాన్ కృష్ణ, మెహర్ 3వ తరగతి, జి.జోయల్ డేవిస్ 4వ తరగతి, డి.చంద్రమోహన్, కె.రిత్విక్ రెడ్డి, జి.ప్రహాస్ మోహన్ 5వ తరగతి, శివ స్మరన్, బి.సాయి హర్షిత్ 6వ తరగతి, తదితర విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# ఎంబీఏ, బీబీఏ విద్యార్థులకు శాతవాహన ఆరోహణ 2024 కార్యక్రమం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయంలోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో గురువారం శాతవాహన ఆరోహణ 2024 ఎంబీఏ, బీబీఏ విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ మల్లేష్ సంకశాల, విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ రాజశేఖర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అలాగే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.హరికాంత్, ప్రోగ్రాం కో కన్వీనర్, డాక్టర్ ఎస్వి శ్రీరంగ ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఈ.మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎంబీఏ, బీబీఏ విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను వెలుక తీయడమే ఇలాంటి కార్యక్రమాలు యొక్క ముఖ్య ఉద్దేశమని, వారిలో ఉన్న కమ్యూనికేటెడ్ స్కిల్స్ నాయకత్వపు లక్షణాలు, కార్పొరేట్ ప్రపంచంలో నిర్వహిస్తున్నటువంటి ఇంటర్వ్యూ విధానంకై జరిగే పరీక్షలు అన్నిటిని ఇందులో సమకూరుస్తూ వారిలో వారిని కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా తయారు చేయడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ఎంబీఏ, బీబీఏ విద్యార్థులు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ ఎంబీఏ విద్యార్థులు, ఎంబీఏ ఫ్యాకల్టీ డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ టి.కృష్ణకుమార్, కామర్స్ ఫ్యాకల్టీ డాక్టర్ తిరుపతి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సావిత్రి, డాక్టర్ రవి పాల్గొన్నారు.

# ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- బైరి వెంకటేశం మోచి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వ సభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా బైరి వెంకటేశం మోచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళితుల్లో మాల, మాదిగ, ఉపకులాలకు మూడు కార్పొరేషన్‌లు కాకుండా మళ్ళీ ఉమ్మడిగా ఒకే ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. అనంతరం నూతన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా సిరిపాటి వేణు, ప్రధాన కార్యదర్శిగా కసుకుర్తి రాజేష్, ఉపాధ్యక్షులుగా మొలుగు మారుతి గోసంగిలను ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రకటించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఔషాధం రవీందర్ గోసంగిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా బాణాల రాజారామ్ డక్కలిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయిల లక్ష్మి నర్సయ్య చిందు, నాయకులు తల్వార్ పరమేశ్వర్ మాంగ్, మార శంకర్ మాల మాష్టి, తూర్పటి లింగయ్య, చింతల అంజి, బొల్లంపల్లి సాగర్ గోసంగి తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల సాగు మంచి లాభదాయకం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ముత్తారం, ఓడేడులో ఆయిల్ పామ్ పంటల క్షేత్ర స్థాయి పరిశీలన**

**ముత్తారం, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల సాగు మంచి లాభదాయకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ముత్తారం మండలంలోని ముత్తారం, ఓడేడు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర్ పంటలను పరిశీలించి, రైతులతో చర్చించి, అంతర్ పంటల వలన కలుగుతున్న లాభాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో దాదాపు 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట వేసి రెండు సంవత్సరాలు దాటిందని, వచ్చే సంవత్సరం దిగుబడి ఆశించే విధంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ప్లాంట్ రావపల్లిలో తొందరగా ప్రారంభిస్తే మిగతా రైతులలో నమ్మకం కలిగి చాలా మంది ముందుకు వచ్చే అవకాశం ఉందని, మరింత ఎక్కువ సాగు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర స్థాయి పర్యటన రెండు రోజులు నిర్వహించాలని రైతులు కోరారు. అనంతరం కలెక్టర్ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులకు సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పరంగా రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. జిల్లాలో క్షేత్ర స్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అక్రమ ఇసుక రవాణాను వెంటనే నియంత్రిస్తామనిఅన్నారు. ధరణి ద్వారా రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, భూ సమస్యలున్న రైతులు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, తహశీల్దార్ సుమన్, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, తాటిపాముల శంకర్, చల్ల సమ్మయ్య, రైతులు సంపత్ రావు, రామన్న తదితరులున్నారు.



# నెలలు గడుస్తున్నా తారు రోడ్డు వేయరెందుకు ?

**- రోడ్డుపై లేగే దుమ్ముతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి**

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గాగిరెడ్డిపల్లి గ్రామస్థులకు తిప్పలు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం నుండి గాగిరెడ్డిపల్లి, సుందరగిరి వరకు, నవాబుపేట, కొండాపూర్‌లను కలుపుకొని హుస్నాబాద్ వరకు ఎన్నో ఏండ్ల నుండి ఈ ప్రాంత తారు రోడ్డుకు నోచుకోలేక చాలా అవస్థలు పడ్డామని ఆయా గ్రామాల గ్రామస్థులు గురువారం రోజున ప్రభాతవార్తతో ఆరోపించారు. ఈ సందర్భంగా గాగిరెడ్డిపల్లి గ్రామస్థులు మాట్లాడుతూ గత కొన్ని నెలల కిందటనే రోడ్డు మంజూరు అయిందని, రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పనులు కూడా జరిగాయని, రోడ్డుపై కంకర వేసి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ నేటికి కూడా తారు వేయకుండా అలానే వదిలి వేశారని దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడవల్సి వస్తుందని, రోడ్డుపై దుమ్ముతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోలేక పోతున్నారని, రాత్రి పూట అయితే నరకం చూస్తున్నామని, రోడ్డుపై తేలిన కంకర కండ్లకు తగులుతుందని, వాహనాలు ధ్వంసం అవుతున్నాయని, వాహనాల టైర్లు వెంట వెంటనే పాడై పోతున్నాయని అంటున్నారు. తారు వేయడం జాప్యంపై సదరు కాంట్రాక్టర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా గతంలో చేసిన రోడ్డు పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేని కారణం చేత ప్రస్తుత పనిలో భాగంగా తారు వేయడం ఆలస్యం,జాప్యం అవుతుందని అంటున్నారు. తారు వేయడం మరింత ఆలస్యం అయితే గ్రామస్థుల తిప్పలతో పాటు అకాల వర్షాలు కురిస్తే మరింత జాప్యం అయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని, వెంటనే తారు వేయించి గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్థులు, మండల ప్రజలు కోరుతున్నారు.



# నిండా ముంచిన ప్రైవేట్ మల్టీపర్పస్ సంస్థ

**- కార్యాలయాలకు తాళాలు - లబోదిబోమంటున్న బాధితులు**

**చందుర్తి, ప్రభాతవార్త:** కూలి నాలి చేసి సంపాదించిన మొత్తంలో కొంత పొదుపు చేసేందుకు నెలవారీగా ప్రైవేట్ చిట్ ఫండ్ మల్టీ పర్పస్ కంపెనీలో పొదుపు చేయగా, ప్రస్తుతం ఆ కంపెనీ అడ్రస్ లేకుండా పోవడంతో ఆ కంపెనీలో డబ్బులు పొదుపు చేసిన బాధితులు లబోదిబోమంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలంతోపాటు పలు మండలాల్లో చిరు వ్యాపారులు, బీడీ కార్మికులు, దినసరి కూలీలు నెలసరివారీగా యూనిక్ స్వయం మల్టీస్టేట్ మల్టీ పర్పస్ సహకార సంస్థ అహ్మదాబాద్ ప్రధాన కార్యాలయం పేరిట చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన 40 మంది 2017లో నెలసరివారీగా వేలాది రూపాయలను సంస్థలో డిపాజిట్ చేశారు. ప్రస్తుతం అంటే డబ్బులకు కాల పరిమితి ముగియడంతో బాధితులు రాజన్న సిరిసిల్ల జిల్లా, కరీంనగర్ సంస్థకార్యాలయానికి వెళ్లగా, కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. గ్రామాల్లో ఏజంట్‌గా పని చేసిన వారిని బాధితులు నిలదీయడంతో కరోనాతో సంస్థ నష్టంలోకి వెళ్లిందని, హైదరాబాద్ ప్రాంతంలో సంస్థకు భూములున్నాయని, వాటిని విక్రయించి డబ్బులు ఇస్తామని సమాధానం చెబుతున్నారని బాధితులు తెలిపారు. కాయ కష్టం చేసిన డబ్బులకు రక్షణ లేకపోవడంతో కార్యాలయాలకు తాళం పడటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. కమిషన్‌కు ఆశ పడ్డ ఏజంట్లు కంపెనీ చేతిలో నిలువునా మోసపోవడంతో బాధితులు ఏజంట్లను నిలదీస్తున్నారు. ఇటీవల కాలంలో ముద్ర సహకార బ్యాంక్ కూడా ఎత్తివేయడంతో బాధితులు రోడ్డుపైన పడ్డారు. ముద్ర బ్యాంకులో పొదుపు చేసిన బాధితులు పోలీసులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయింది. మళ్లీ యూనిక్ సంస్థ భారీగా డిపాజిట్లను సేకరించి, చేతులు ఎత్తేయడంతో బాధితుల బాధలు వర్ణణాతీతంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సహకార సంస్థలో పెట్టుబడి పెట్టిన డబ్బులను తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




**కాయ కష్టం చేసి డబ్బులు పొదుపు చేశా...** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన అంబాల లక్ష్మి బాయి స్థానిక బీడి కంపెనీలో బీడి కార్మికులుగా పని చేస్తూ నెలకు 900 చొప్పున 72 నెలలు చెల్లించగా, మొత్తం డబ్బులు 64,800 కాగా ఇట్టి డబ్బులకు కాలపరిమితి ముగిసి ఆరు నెలలు అవుతున్న డబ్బులు రాకపోవడంతో ఇబ్బందిగా మారిందని అన్నారు. ఏజంట్ మాకంపెనీ టేకదారును డబ్బులు అడిగితే సంస్థ దివాలా తీసిందని సమాధానం చెబుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా నా డబ్బులకు న్యాయం చేయాలని లక్ష్మిబాయి కోరారు.



# అపరశబరిమలై.. జమ్మికుంటలో రెండోవ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవాలు నేటి నుంచే ప్రారంభం

## కోర్కెలు తీర్చే కొంగు బంగారం... శ్రీ అయ్యప్ప స్వామి..

## పీఠాధిపతులు, అతిరధమహారథుల రాక.. సకల ఏర్పాట్లు పూర్తి..







**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కలియుగ ఈహలోక వైకుంఠంగా వరాజిల్లుతున్న శబరిమలై అయ్యప్పస్వామి ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో 1985 నవంబర్ 2వ తేదిన మాలాధారణ చేసిన ఆరుగురు అయ్యప్ప స్వాములతో శ్రీకారం చుట్టిన జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయలో నేడు ప్రతియేట 3000 పైచిలుకు మంది అయ్యప్ప స్వాములు మాలాధారణ గావిస్తున్నారు. ఆనాడు బ్రహ్మశ్రీ ఎస్ చంద్రమౌళి గురుస్వామి, బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ, సిరిమల్లె జయేందర్ గురుస్వామిల ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని వ్యాపార వాణిజ్య వర్గాలు భక్తుల పరిపూర్ణ సహకారంతో ఆరోజుల్లో రెండు కోట్ల రూపాయల పైచిలుకు ప్రజా విరాళాలతో నిర్మితమైన జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం 1999మార్చి 3వ తారీఖు శ్రీశృంగేరి శారద ఫీఠాధిషులైన జగద్గురు శంకరచార్యులు, శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ స్వామి దివ్య ఆశీస్సులతో రాజరాజేశ్వరి పీఠాధిపుతులైన సచ్చిదానంద సరస్వతి దివ్య కరములచే.. ఆనాడు విగ్రహా ప్రాణప్రతిష్ట వైభవోపేతంగా జరిగింది. మహోకుంభాభిషేకంలు గావించారు. ఆనాటి నుండి నిత్య గణపతి హోమంలు ఆలయంలో దీప, దూప నైవేద్యాలతో దేదివ్యమానంగా జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం భక్తుల పాలిట కోర్కెలు తీర్చుతున్న కొంగు బంగారంగా మారిపోయింది.

శ్రీశ్రీ బ్రహ్మశ్రీ చంద్రమౌళి గురుస్వామి తనయుడు వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆలయం తెలంగాణ ప్రాంతంలో దశదిశలా భక్తులకు చేరువైంది. ఆనాటి నుండి ప్రతియేట వార్షికోత్సవాలు, మండలపూజ మహోత్సవాలు, మకరజ్యోతి దర్శనాలు, ఓనం పూజలు, విశుపూజలు, మహోన్నతంగా కేరళ సాంప్రదాయ పద్ధతిలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామి వారి మూల విగ్రహానికి మహోన్నతమైన వజ్రవైడుర్యాలతో పొదిగిన అభరణాలను స్వామి వారికి సమర్పించారు. ఆనాటి నుండి ప్రతియేట జమ్మికుంట అయ్యప్పస్వామి ఆలయంలో భక్తుల కోలహాలం రోజురోజుకు పెరిగిపోయింది.

ఆలయంలో పరివార దేవతమూర్తులైన విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్య స్వామి, విష్ణుమూర్తి, శివలింగం, పార్వతిదేవి, లక్ష్మిదేవి, శ్రీ కృష్ణుడు, జంటనాగులు, నవగ్రహాల ఆలయాలను పదునెట్టంబడిని నిర్మాణం చేసి, కంచికామకోటి

పీఠాధిషులు శ్రీశ్రీ జయేంద్ర సరస్వతి ఆశీస్సులతో విగ్రహా ప్రతిష్ట గావించినారు. ఈ ఆలయానికి కేరళ అయ్యప్ప స్వామి రాజ వంశీయులు శ్రీ రాజరాజ వర్మ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణం పూర్తిగా తమిళనాడు మహాబలిపురం శిల్పకారులచే చెక్కబడింది. ఆనాటి నుండి ఈ ఆలయం ఉత్తర తెలంగాణ జిల్లాలైన

కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజమాబాద్, మహారాష్ట్ర, చత్తీస్ఘడ్ ప్రాంతాల నుండి ప్రతియేట అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

**రెండోవ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవముల...**

ఆలయంలో అయ్యప్ప స్వామి మూల విగ్రహాలు ప్రతిష్టించి 25 వసంతాలు పూర్తికావడంతో జమ్మికుంట పట్టణంలోని పరిసర గ్రామాలలో " ఇంటింటా అయ్యప్ప.. 25వసంతాల " మహోత్సవాలు జరుపుకుంటున్నారు. పాల్గుని శుద్ధ శుక్రవారం రెండోవ తేది నేటి నుండి బ్రహ్మశ్రీ చంద్రమౌళి గురుస్వామి తనయుడు వెంకటేష్ శర్మ సారధ్యంలో కేరళ బ్రాహ్మణులచే రెండోవ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవాలు నేటి నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా గత నాలుగు మాసాలుగా అయ య్యప్ప స్వామి ఆలయాన్ని పరిసరాలను ఈహలోక వైకుంఠంగా సప్తవర్ణాలతో, విద్యుత్ దీప అలంకరణలతో చూడముచ్చటగా తీర్చిదిద్దారు. జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం (శివాలయం) నుండి అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దిన స్వర్ణ రథోస్వంపై మేళాతాళాల మధ్య కొలాట బృందాలతో పురవీదుల గుండా " స్వామియే శరణు అయ్యప్ప " అన్న శరుణుఘోషతో రథోత్సవ యాత్ర జరుగనున్నది. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

23న శనివారం త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 8.02ని॥లకు ఓంకార ధ్వజరోహాణం, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యవచనం, రక్షబంధనం, పంచగవ్య ప్రాసన, ఋత్విక్ వరణం, అంకుర్పారణ, అగ్నిదమనం, యాగశాల ప్రవేశం, ద్వార పూజ, షోడషస్థంభ పూజ, అంఖండ దీపరాదన, నవగ్రహా, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, సర్వోతోభద్ర, మంటపరాధన, బ్రహ్మకళాశస్థాపన, సహాస్ర కళాశస్థాపన, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, సాయంత్రం 5.02 ని॥లకు మహాగణపతి, నవగ్రహా, స్థాపిత, దేవత హోమంలు, జలాధీవాసం, హారతి, దర్బార్సేవ, మంత్రపుష్పం, చతుర్థవేద స్వస్తి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగనున్నాయి.

24న చతుర్థి ఆదివారం నాడు ఉదయం 8.02ని॥లకు మంగళవాయిద్యములతో గోపూజ, నిత్యపూజ, ప్రతిష్ట, మూలమంత్ర హోమంలు, " మహాసుదర్శనహోమం" 360 కళశాలతో మహాస్నపనము, సహాస్ర కళశపూజ,

ధాన్యధివాసం, సాయంత్రం 4.02 ని॥లకు ఆదిపరాశక్తి ముగ్గురమ్మల మూలపూటమ్మ, నవచండీహోమంలు, ఫల,

**పుష్ప, క్షయ్యధివాసంలు జరుగనున్నాయి.**

25న పౌర్ణమి సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన ఉత్తర పాల్గుణి నక్షత్ర పర్వదినంన ఉదయం 8.02ని॥లకు మంగళ వాయిద్యంలతో గోపూజ, శ్రీ అయ్యప్ప స్వామికి మంగళస్నానములు, నిత్యపూజ, పంచసుక్త, శాంతిపౌష్టిక, మూలమంత్ర, హావనము, ఆదివాస హావనము, ధయాది హావనము, జయధి హావనము, బలిహారణ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ జగద్గురు పుషగిరి శంకరచార్య మహాప్రస్థానం, విద్యశంకర భారతి స్వామి కరలములచే కరకములచే ఉదయం 10.02ని॥లకు 108 రకాల పూజ దవ్ర్యములచే మహాపూర్ణాహుతి, "బ్రహ్మకళశ" ఉద్వాసన, ఉదయం 11.15ని॥లకు అభిజిత్ లగ్న ముహార్తమున అయ్యప్ప స్వామి ఆలయ శిఖరమునకు మహాకుంభాభిషేకములు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వాములు తెలిపారు. ఇదే రోజు సాయంత్రం 6.00గంటలకు పూష్పభిషేకములు, 7.15 ని॥లకు ఆలయంలో అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ నిర్వహించనున్నారు. మూడురోజుల పాటు ఆలయానికి వచ్చే భక్తకోటికి అతిథులకు మహాఅన్నదాన కార యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖుల రాకకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

# మెగా క్యాంప్ కు విశేష స్పందన



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవరణలో గురువారం నిర్వహించిన మెగా క్యాంప్ కు విశేష స్పందన లభించింది. గురువారం నిర్వహించిన మెగా క్యాంపులో యూనియన్ బ్యాంక్ లో ఖాతా లేని 190 మందికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరిచారు. 70 మందికి ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, 65 మందికి ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమాయోజన, 45 మందికి అటల్ పెన్షన్ యోజన స్కీం కింద నమోదు చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ క్యాంప్ విజయవంతానికి బ్యాంక్ మిత్రులు కీలకపాత్ర పోషించారు. శుక్రవారం కూడా మెగా క్యాంపు ఉంటుందని, ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ దొరస్వామి నాయక్, రీజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నితీష్, బ్యాంక్ మిత్రులు సమ్మెట అచ్యుత్, ఈర్ల రమేష్, పర్లపల్లి మమత, ఆరెల్లి స్వరూప, ఈర్ల దివ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడితే భారీ జరిమానా.. మున్సిపల్ కమీషనర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడిన వారికి భారీ జరిమానా విధించబడునని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలో ఉన్న చిరు వ్యాపారులకు, హోల్సెల్ షాపుల వారికి ఫంక్షన్ హల్స్, రెస్టారెంట్స్ వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 120 మైక్రాన్స్ కన్నా తక్కువ మందం ప్లాస్టిక్ కవర్లు వాడాకాన్ని నిషేదించినట్లు ఆయన తెలిపారు. వారి ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడినట్లయితే రూ. 5000 నుండి 50000 రూపాయల వరకు జరిమానా విధించబడునని, జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహామ్మద్ ఆయాజ్ తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం ద్వారా అనారోగ్యాల బారిన పడతామని, ప్లాస్టిక్ కవర్లు వాడకుండా క్లాత్ సంచులు వాడాలని ఆయన పలు సూచనలు చేశారు.

# ప్రజలంతా ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి.. సిఐ



**వీణవంక, ప్రభాత వార్త:** రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ అన్నారు. గురువారం వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో భద్రత దళాల జవాన్ల కవాతు నిర్వహించబడింది. ఈ సందర్భంగా రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురిచేస్తే తమకు సమాచారం అందించినట్లయితే ఎన్నికల నియామవళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ఒక పార్టీ ఇంకొక పార్టీ పై సామాజిక మాధ్యమాల్లో ఇబ్బందికర ఆరోపణలు చేసిన చర్యలు తప్పవని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలగకుండా ఓటును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు.

# అంత్యక్రియ ఖర్చులకు ఎమ్మెల్యే కుంభం చేయూత

**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన వల్లమల్ల పెద్ద నర్సింహ మృతి చెందగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం అందజేశారు. ో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకట్రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంత ఎల్ల గౌడ్, బిక్షపతి, చిన్నం స్వామి, కందాటి సామిరెడ్డి, ఆరూర్ నర్సింహ, వెంకటయ్య, అంజయ్య, బాంద్ పాష, లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ శివ అన్నారు. గురువారం మండలంలోని మూలసాల గ్రామంలో ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు ప్రతిమ ఆసుపత్రి సేవలు, నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణ, హెల్త్ ప్యాకేజీలపై వివరించారు. ప్రతి శుక్రవారం ఉచిత బస్సు సర్వీస్‌ను అందిస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య, శిక్షణ వివరాలు ఆన్‌లైన్ విధానంపై అవగాహన



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాయలంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియాలోని అన్ని విభాగాల ఉద్యోగులకు మెడికల్, శిక్షణ వివరాలను ఆన్‌లైన్ విధానంపై డిజీఎం ఐటి హరి శంకర్ గురువారం అవగాహన కల్పించారు. ఎస్ఓటూజీఎం బచ్చ రవీందర్‌తో కలిసి ఐఎన్ఈ, పిఎంఈ, విటిసి శిక్షణ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గతంలో మాదిరిగానే ఇకపై వివరాలు ఉద్యోగుల వివరాలు ఆన్‌లైన్ పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి మెనేజర్ శ్రీరంగారెడ్డి, మెనేజర్ ఐటిర నారాయణ, సీనియర్ ఐటి ప్రోగ్రాం రేష్మా, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సంక్షేమాధికారులు సురేందర్, ఓంకారి బాబు, సంబంధిత విభాగాల సీనియర్ అసిస్టెంట్లు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ఎంఎస్.రాజ్‌ఠాకూర్ సోదరుని వర్ధంతి సభలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

### హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణా రావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తమ్ముడ శైలేందర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. మంత్రి ఈ సందర్భంగా శైలేందర్ పెద్ద సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయోధ్య సింగ్, కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హాజరై శేలేందర్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పాతపల్లి ఎల్లయ్య, కొలిపాక సుజాత, ముస్తాఫా, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, టి.యుగేంధర్, కొలిపాక మల్లయ్య, గట్ల రమేష్, మారెల్లి రాజిరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఏఐటియుసి నాయకులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఓసిపి 3 సిహెచ్‌పిని ఏఐటియుసి నాయకులు గురువారం సందర్శించి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజారత్నం, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ గంధం సాంబశివ రావు మాట్లాడుతూ సిహెచ్‌పిలో ఫైర్ కోల్‌తో కార్మికులు ఇబ్బంది పడుతున్న యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, బంకర్‌లో ఫైర్‌కోల్ మండుతున్న, ఫ్లో ఫీ దర్‌లో వాటర్ సంప్‌నిండి నీరు నిలిచిపోయిన, ఫైలర్ క్వారీలో ఫైర్ కోల్ వెట్టింగ్ చేయకుండా వచ్చి ఫీడర్‌లో పోయడం వల్ల కార్మికులకు శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉన్న యాజమాన్యం కేవలం ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ మీద లేకుండా ఉన్నదని ఎద్దేవ చేశారు. రాబోయే మూడు రోజుల సమయంలో సమస్యలు పరిష్కరించకుంటే సోమవారం నుంచి ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన వారం చేయనున్నామని, దాని వల్ల కూడా యాజమాన్యంలో స్పందన రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ సెగ్గాం శంకర్, అసిస్టెంట్ సెక్రటరీ అల్లి రమేష్, రాజ్‌కుమార్, సమ్మయ్య, కిషోర్, లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో గురువారం నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు అయినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, డిఈవో5 పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, ఈ పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, 7,717 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షకు హాజరైనారని, 99.8 హాజరు శాతం నమోదు అయినట్లు, అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డిఈవో మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ముగ్గురు బెల్ట్‌షాప్ నిర్వహకులపై కేసు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి ఈడుగురాళ్ల రామచంద్రం వద్ద 18,540 రూపాయల, కొమెరి ఎల్లం వద్ద 9,060 రూపాయల, ఈడుగురాళ్ల రామచంద్రం వద్ద 20వేల రూపాయల విలువజేసే మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## కార్మికుల పని రక్షణలో యాజమాన్యం నిర్లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కార్మికుల పని రక్షణలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కార్మికుల రక్షణ కవచం లాంటి సేఫ్టీ బూట్లు నాణ్యమైనవి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. జిడికె 11వ గని కార్మికులను గురువారం ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాజమాన్యం ఇప్పటికకైనా గుర్తింపు పత్రంను గుర్తింపు సంఘంకు ఇచ్చి కార్మికుల అనేకసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో అనుభవజ్ఞులైన కార్మికులచే సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి కార్మికుల పని ప్రదేశాలలో పూర్తి స్థాయిలో అధికారులు సేఫ్టీగా పని చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి రాజమౌళి, జె.గజేంద్ర, బొగ్గారం శ్రీనివాస రావు, జె.మల్లేష్, సిహెచ్.దేవేందర్, తిరుపతి రెడ్డి తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## వకీలుపల్లి గని ఉద్యోగులకు అవగాహన



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య శాఖ డివైసిఎం డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం వకీలుపల్లి గని ఉద్యోగులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తల గురించి ఉద్యోగులకు గురువారం అవగాహన కల్పించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా కిషోర్ ఉద్యోగులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ తగిలినప్పుడు ప్రథమ చికిత్స గురించి వివరించారు. ఎండలోకి వెళ్లినప్పుడు లేతరంగు దుస్తులు, తలకు టోపీ లేదా తల పాగా ధరించాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ రవి కిరణ్, రక్షణాధికారి రామ్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ ఓంకారి బాబు, ఫిట్ సెక్రటరీ బొంత రాజు, ఇతర ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకట్రావ్‌పల్లె చెక్ పోస్టు వద్ద తనిఖీలు



ముస్తాబాద్, ప్రభాతవార్త.

లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావ్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద గురువారం సిరిసిల్ల ఆర్డీఓ రమేష్ ముస్తాబాద్ తహశీల్దార్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్దెల్లి ప్రకాష్ తల్లిని పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్సీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

టిపిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ తల్లి మధునమ్మ అనారోగ్యంతో బాధ పడుతుండగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు గురువారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో బొంతల రాజేష్, కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, సదానందం, మారెల్లి రాజిరెడ్డి, జక్కుల దామోదర్, తిప్పారపు శ్రీనివాస్, నాయిని ఓదెలు తదితరులున్నారు.



## రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్, ఫిషరీస్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన సారంగపాణి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

నూతనంగా రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరిగారి ప్రీతంను, రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ సాయి కుమార్ ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి గురువారం గాంధీభవన్ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో



అన్ని కులాల వారికి ఆర్థికంగా, విద్యాపరంగా, సాంఘిక పరంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం హర్షనీయం అన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరిగారి ప్రీతం ని, ఫిషరీస్ చైర్మన్ సాయి కుమార్ ని నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రీతం ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా రాష్ట్రంలోని దళితులందరికి ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని, హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నేషనల్ లా స్కూల్ ఆఫ్ యూనివర్సీటీ ధృవీకరణ పత్రం

**అందుకున్న అట్ల శ్రీనివాస్‌రెడ్డి**
**నేషనల్ లా స్కూల్ ఆఫ్ యూనివర్సీటిచే అట్లకు అభినందనలు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటి అసోసియేట్ ప్రొ.డాక్టర్ సుధాంశు కుమార్ వ్యాసరచన పోటీలో అత్యుత్తమ ప్రతిభ చూపిన అట్ల శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటి గురువారం నిర్వహించిన వెబ్ నార్‌లో అట్ల శ్రీనివాస్‌రెడ్డికి ధృవీకరణ పత్రంను




అందించారు. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం మార్చి 15 రోజును పురస్కరించుకొని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటి నిర్వహించిన అంత ర్జాతీయ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న వేల మంది రిసెర్చ్ స్కాలర్‌లు,న్యాయ వాదులు, మెజిస్ట్రేట్‌లు,లా విద్యార్థులుల్లో నుండి వంద మంది మాత్రమే వెబ్‌నార్‌లో పాల్గొనే సువర్ణ అవకాశం నేను దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల చట్టం,రక్షణపై అంతర్జాతీయ నిపుణుడు అర్జెంటీనా దేశస్తుడు ఆంటోనినో సెర్రా క్యాంబాసీర్స్ ,డాయంకె బండారి ఫౌండర్ డైరెక్టర్, గ్లోబల్ అకాడమీ ఆఫ్ లా టెక్ ఎడ్యూకేషన్, రీసెర్చ్ హైదరాబాద్,ప్రొ.డా.అశోక్ ఆర్ పాటిల్ వైస్ ఛాన్సలర్,నేషనల్ యూనివర్సిటి ఆఫ్ స్టడీ అండ్ రీసెర్చ్ ఇన్ లా రాంచీ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**వెల్గటూర్,ప్రభాతవార్త :**

వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామంలో గురువారం మండల పశువైద్యాధికారి పి.శ్రీప్రియ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి,56 ఆవులు,ఎద్దులు 42 ,గేదలకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆదేశాలతో గ్రామ పంచాయతీలకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పశువులకు గాలికుంటు వ్యాదికి ఉచిత టీకాలు వేయనున్నట్లు,వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నాగరాజు, కుమార్, రామ్‌కుమార్,నవీన్,నారాయణ,లక్ష్మి చంద్రయ్య, పాల్గొన్నారు.

## చర్లపల్లి గ్రామంలో ఎక్కలదేవి గుట్టకు పురాతన విగ్రహాలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో చర్లపల్లి గ్రామ శివారులో ఎక్కల్‌దేవి గుట్టకు జరుగుతున్న ఉపాధి హామీ పనులు చేస్తుండగా గురువారం భారీగా దేవుని శిలా విగ్రహాలు కనిపించాయి. వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు గురువారం ఎక్కలదేవి గుట్టకు ఉపాధి పనుల్లో భాగంగా కందగాలు తవ్వుతుండగా దేవుళ్ల శిల విగ్రహాలు బయటపడ్డాయి. ఫీల్డ్ అసిస్టెంట్ జుంజుపల్లి సురేష్ తెలిపారు. సుమారు 10 నుండి 15 విగ్రహాలకు ఈ విగ్రహాలకు ఉపాధి హామీ కూలీలు పసుపు కుంకుమ కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు.

## ప్రపంచ అటవి దినోత్సవం



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

ప్రపంచ అటవి దినోత్సవం సందర్భంగా అడవుల యొక్క ప్రాముఖ్యత,మానవాళి మనుగడకు అడవుల యొక్క సహకారం గురించి ఆత్మకూర్ గ్రామంలో జి.పద్మ,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ల్యాగలమర్రి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ మార్చి 21వ తేది ప్రాముఖ్యత ప్రజలలో అవగాహన పెంపొందించటానికి ప్రపంచ అటవి దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. అడవులను నాశనం చేయడం వలన కలిగే నష్టాలు,అనర్థాలను నిర్మూలించడానికి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు అడవులలో పచ్చదనం పెంపొందించుట వర్షపు నీటిని వృదాగా పోకుండా కందకాల ద్వారా భూమిలో నిల్వ ఉండేలా చేయడం భూసారం కొట్టుకుపోకుండా చెయ్యడం గురించి గ్రామ ప్రలకు అవగాహన కల్పించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలో అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పోలీస్ సిబ్బంది పేట్రోలింగ్ చేస్తుండగా గ్రామంలోని బస్టాండ్‌లో అనుమతి లేకుండా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.






## మంత్రి పొన్నంకు ఘన స్వాగతం



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కాంగ్రెస్ నేతలు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ మేరకు ధర్మపురి క్షేత్ర సందర్శనానికి వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కాసేపు రుక్మాపూర్‌లో ఆగినారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న ఆద్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ సీటు కైవసం చేసుకోవాలని కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## బీసీలకు 50 శాతం రిజర్వేషన్లే అమలు చేయాలి

**-నల్ల వెంకటేశ్వర్లు**



**మెటుపల్లి అర్భన్, మార్చి 21, ప్రభాతవార్త:-**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అద్యక్షులు నల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మెటుపల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు జరిగింది. దీనిలో భాగంగా బీసీ కార్యనిర్వాహక అద్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయిన బీసీ ఓట్లతో గెలిచి అధికారం ఉన్న బీసీలను పట్టించకోవడంలేదని, బిఆర్ఎస్ పార్టీ 37 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లు 27 శాతం చేసిందని దీనీని 50 శాతం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని. బీసీ ఉద్యోగుల రిజర్వేషన్ సౌకర్యం వెంటనే కల్పించాలని కేంద్ర రాష్ట్ర బీసీ సబ్ ప్లాన్ ఇంటర్ ఏర్పాటు చేయాలని అద్దె భవనంలో ఉన్న బీసీ గురుకులను పర్మినెంట్ భవనాలు ఏర్పాటు చేయాలని. అలాగే బీసీలకు క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని మరియు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీసీ విద్యార్థిని స్కూల్ కళాశాల స్థాయిలో హాస్టల్లో మిస్ చార్జీలు పెంచాలని, పార్టీలు ఏదైనా బీసీ అభ్యర్థికి బీసీ సంక్షేమ తరపున మద్దతు ప్రకటించాలని ఏకగ్రీవంగా దీన్ని తీర్మాణం చేస్తున్నామని దీనిని రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని బీసీలు ఐక్యంగా ఉంటే సాధించలేని ఏం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, బొమ్మల శంకర్ శ్రీకాంత్ అద్యక్షులు మాచర్ల సందానందం, బాలి అజయ్, బింగి వెంకటేష్ శ్రీనివాస్, బీసీ నాయకులు బొమ్మల శంకర్, కృష్ణమూర్తి, భూమేశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు మెటుపల్లి పారిశుద్ధ్య కార్మికులు

**మెటుపల్లి అర్భన్, మార్చి 21, ప్రభాతవార్త:-**

మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ధర్మపురి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మెటుపల్లి మున్సిపల్ నుండి పదిమంది పారిశుద్ధ్య సిబ్బంది అక్కడ పారిశుద్ధ్య పనులు నిర్వహిoచడానికి బయలుదేరి ఈ రోజు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముజీబ్ అశోక్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని దొంగిలించిన దుండగులపైన చర్యలు తీసుకోవాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

మల్కాజిగిరి జిల్లాలోని జ్యోతినగర్ దోబిఘాట్ దగ్గర ఏర్పాటు చేసిన చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు విగ్రహాన్ని ఎత్తు కెళ్లారని, ఐలమ్మ విగ్రహాన్ని దొంగిలించిన దుండగులపైన చర్యలు తీసుకోవాలని తెలటంగాణ రాష్ట్ర రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పాలడుగుల కనకయ్య డిమాండ్ చేశారు. విగ్రహాన్ని దొంగిలించడం యావత్ తెలంగాణలోని బహుజను లందరినీ అవమానించడమేనని, ఈ విషయంపై అక్కడ ప్రభుత్వ అధికారు లు త్వరలోనే దుండగులను అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లాల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతాలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ పరిధి అల్లూరు ఎస్టీ కాలనీ 1 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం శ్రీమంతాలు నిర్వహించారు. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులు కె.అరుణ, జె.రుపికా, కె.రాజేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్ శైలజ శ్రీమంత వేడుకలను నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ శైలజ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు.

## వైభవంగా పోచమ్మ బోనాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో చిరుతల రామాయణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాయణ భక్తమండలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కొత్తగూడెం క్రైం, మార్చి 21 – ప్రభాతవార్త:




రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చరనయలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లాలోని సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏరార్పటు చేరశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతితో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చిం చారు. ఎన్నికల్లో అక్రమంగా నగదు మదనయం సరఫరాను నిరోదిం చేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను, 10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ డీఎస్పీ జంగారెడ్డిగూడెం డీఎస్పీ, పోలవరం డీఎస్పీ, సరిహద్దు పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గొన్నారు.

## వెల్మ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలి

### వెలమ సంక్షేమ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు కమిషన్స్ ఏర్పాటు చసిన విధంగానే వెలమ సామాజిక వర్గానికి కూడా పద్మ నాయక వెలమ కమిషన్ ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ టి.వెంకటేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జ బుచ్చా రావు, డి.నర్సింగ రావు, బి.బాబురావు, ఎస్.కాంతారావు, ఇ.లక్ష్మణ రావు, పి.మాధవ రావు, కె.సంపత్ రావు, పి.సంపత్ రావు, జె.ప్రభాకర్ రావు, ఎ.సంపత్ రావు, ఎం.ప్రకాష్ రావు, పి.ప్రభాకర్ రావు తదితరులున్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

పాల్వంచ, మార్చి 21 – ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక సదుపాయాలు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డీఏవీ మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని ఆమె సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలన్నారు. ఇన్విజిలేటర్లు ఎటువంటి పొరాపట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, ఏదైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆమె వెంట ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ వివేక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారాలు అవసరం

### – ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ



చందుర్తి, ప్రభాతవార్త:

సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారాలు ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిరు ధాన్యాలు తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులు ఇంటి వద్ద పెరిట తోటలు పెంచుకొని పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. మంచి శక్తివంతమైన ఆహారం తినిగి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పిల్లలు, తల్లులతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పద్మ, రాధిక, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సబిత, వినోద, తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

## కట్ట లింగంపేట గ్రామంలో పశు వైద్య శిబిరం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి నితిన్ కుమార్ తెలిపారు. ఈ పశు వైద్య శిబిరంను రాజన్న సిరిసిల్ల జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులకు పశు పోషణల గురించి వివరించి, పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రైతులకు సూచనలు చేశారు. ఇందులో భాగంగా 150 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ వైద్య శిబిరంలో పశు వైద్య సహాయకులు మౌనిక, గోపాల మిత్రలు అజయ్, రాజు, సబ్ ఆర్డినేట్ బాలకృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు.

## మన ఇసుక మన వాహనం ప్రారంభించిన తహసిల్దార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త

ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్ర యాలు నిర్వహించనున్నట్లు బూర్గంపహాడ్ మండల తహ సిల్దార్ ముజాహీద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక ఆన్‌లైన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌక ధరకు ఇసుక లభించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా అధునాధన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు.

ప్రస్తుతం సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. మొదటగా సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఆయా రీచ్‌లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద ప్రభుత్వ ఉద్యోగు లను ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, ఎస్ఆర్‌వో రామ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల లో రేణుక ఎల్లమ్మ కు కుంకుమ పూజలు

## వైభవంగా రేణుక ఎల్లమ్మ ఉత్సవ మూర్తుల శోభయాత్ర



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్థుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు, వస్త్రా అలంకరణ, హారతి నిర్వహించి అనంతరం మార్కండేయ గుడి నుండి ఎల్లమ్మ గుడి వరకు భారీ ఎత్తున శోభయాత్ర మంగళహారతితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అంతేకాకుండా ఆలయంలో పట్నాలు, బోనాలు, మంగళహారతి, మంత్రపుష్పం, మహా నైవేద్యం, తీర్థ ప్రసాద వితరణతో పాటు ఎల్లమ్మ అవతారంలో చేపట్టిన పలువురి నృత్యాలు ఆకర్షించాయి. కాగా ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో దర్శించుకుని పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు యాగండ్ల సుమన్ గౌడ్, చిరంజీవి గౌడ్, పొన్నం పరశురాం గౌడ్, కరభుజ సురేష్ గౌడ్, కాలికంటి రాజశేఖర్, చక్రం గౌడ్, మంద తిరుపతి, పొన్నం శ్రీనివాస్ గౌడ్, బక్కుల శ్రీనివాస్, బండారి తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

**మల్యాల, ప్రభాత వార్త:** గర్భిణీలు తల్లులు పోషకాహారం తీసుకోవాలని మల్యాల అంగన్‌వాడీ సిడిపిఓ నర్సంగారాణి కోరారు. గురువారం మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు అంగన్‌వాడీ కేంద్రంలో పోషక విలువలపై గర్భిణీల తల్లులు, చిన్నారులకు అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన తల్లిబిడ్డ సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు పౌష్టికాహారం పై శ్రద్ధ వహించి సంపూర్ణ ఆరోగ్యానికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రాసన, గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పవిత్ర, అంగన్‌వాడీ టీచర్లు మమత, పద్మ పాల్గొన్నారు.



# రీసెర్చ్ సామాజిక స్పృహతో కలిగి ఉండాలి

## శ్రీచైతన్య విద్యాసంస్థల కృషి అభినందనీయం

## శ్రీ చైతన్య మహోత్సవంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్






**ఖమ్మం విద్యావిభాగం, మార్చి21, ప్రభాతవార్త:** రీసెర్చ్ ప్రవత్ల విద్యార్థులలో సామాజిక దృక్పథం కలిగి ఉండాలని, విద్యతో పాటు రీసెర్చ్ పట్ల సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. పొన్నెకల్‌లోని శ్రీ చైతన్యఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీసెర్చ్‌లో సాంస్కృతిక కార్యక్రమాల కొరకు రెండు రోజుల పాటు నిర్వహించే శ్రీ చైతనోత్సవ్ 2024ను ఖమ్మంజిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్టేట్ బోర్డ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఏ.పుల్లయ్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉజ్వల్ కుమార్ బెహరా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో విద్యార్థులు రీసెర్చ్ పట్ల సామాజిక స్పృహతో ఎలా ఉంటారో ప్రస్తావించారు. శ్రీచైతన్య విద్యార్థులు కూడా మరింత సామాజిక స్పృహతో సమాజానికి ప్రస్తుతం కావాల్సిన సేవ చేయాలని విద్యార్థులు దీనిని ఒక బాధ్యతగా నిర్వహించాలన్నారు. సామాజిక బాధ్యతగా బ్లడ్ డోనేషన్, అనాధాశ్రమల సందర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ సెక్రటరీ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యపట్ల మరింత శ్రద్ధగా ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని నూతన ఆవిష్కరణలకు మరింత బాధ్యతగా సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల్‌కుమార్ బెహారా, కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక, కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సీఈవో శ్రీనివాస్, ఏవో వైశాలి, వివిధ విభాగాల అధిపతులు సుదర్శన్, రాజేష్, కృష్ణ ప్రసాద్, డాక్టర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైం ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:-** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముందు జాగ్రత్తగా హిస్టరీ షీటర్లు, చెడు నడత కలిగిన రౌడీషీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12ఎఫ్ఎస్టి, 15ఎస్ఎస్టి, 2ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 10ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24/7 నిఘా ఉండాలన్నారు. అదే విధంగా సాధారణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్ వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నమోదు అయిన కేసులు, చార్జీషీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్‌పై విస్తృత ప్రచారం చేయాలని, యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమీషన్ నిశితంగా పరిశీలిస్తోందని ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్థవంతంగా విధుల నిర్వహణ చాలని ఆదేశించారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లుగా విభజించి ఎస్సై, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లకు బాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏఎస్‌పి అవినాష్‌కుమార్ పాల్గొన్నారు.

మంథని వార్త
మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి



# నిజాయితీగా పనిచేస్తున్న అధికారిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జ్ కల్వల శరత్‌మాదిగ

**మంథని - ప్రభాతవార్త** కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తూ వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలను అందించే విధంగా నిజాయితీగా పనిచేస్తున్న మంథని కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలత పైన కొంత మంది తప్పుడు ఆరోపణలు చేస్తూ పరువుకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జ్ కల్వల శరత్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు చందు మాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని ప్రాంతంలో గత కొంత కాలంగా కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దళిత మహిళా అధికారిపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలు చేసే వ్యక్తులు తీసుకవచ్చే పైరవీలకు అడ్డుకట్ట వేస్తుందనే ఉద్దేశంలో వారు మహిళా అధికారిపైన తప్పుడు ఆరోపణ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలు చేసేవారి వెనుక ఎవరు ఉన్నారో వారి వివరాలు త్వరలో బయటపెడుతామని వారు అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ నిజాయితీ పనిచేసే దళిత మహిళా అధికారిపైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు



**మంథని - ప్రభాతవార్త** మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్టవీధిలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చెడిపోవటంతో గురువారం వార్త ప్రజల సమాచారం మేరకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం వరకు ఏఇ మల్లయ్య తన సిబ్బందితో దగ్గరుండి మరమ్మత్తులు చేసి తిరిగి వార్డు ప్రజలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు. వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తన సిబ్బందితో శ్రమించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరించిన ఏఇ మల్లయ్యతో పాటు సిబ్బందిని ప్రజలు అభినందించారు.

# మహిళా సాధికారితతోనే దేశాభివృద్ధి

## ఎస్సై రాణివర్మ




**మంథని రూరల్ - ప్రభాతవార్త** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతనే దేశం అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా విద్యార్థులు చదువుకుని అన్ని రంగాల్లో ముందుండాలని మంథని ఎస్సై రాణివర్మ అన్నారు. గురువారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలికల సాధికారిత కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలకు డయల్ 100, ఫోక్సో చట్టం, షీటీం, హ్యాక్‌వ, బాల్యవివాహాలు మొదలైన అంశాలపైన అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు వరలక్ష్మి, జ్యోత్స్న, ప్రవంతి పాల్గొన్నారు.

# మల్యాల మండల పంచాయతీ అధికారి బదిలీ

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వాసవి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆమెను కొడిమ్యాల మండలానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా మల్యాలకు ఇంచార్జ్ ఎంపివో గా మల్యాల ఎంపిడివో కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# శాంతియుత వాతావరణంలో 'ఎన్నికలు'

**-అడిషనల్ ఎస్పి భీంరావ్**

మెటుపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:- పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని ఎన్నికల కోడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా అడిషనల్ ఎస్పి భీంరావ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెటుపల్లి పట్టణంలో సీఐఎస్ఎఫ్ జిల్లా సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను గురువారం అదనపు ఎస్పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయుధ బలగాలు మెటుపల్లి బస్



డిపో నుండి వెంకట్రావుపేట శివారు వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని, ఎన్నికల ప్రశాంత వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారనే ధైర్యాన్ని కల్పించడానికి పోలీసు కవాతు తోడ్పడుతుందని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుధబలగాల సిబ్బంది విధులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో మెటుపల్లి, కోరుట్ల సీఐలు పి.నవీన్, సురేష్ బాబు, ఆర్ ఐ రామకృష్ణ, ఎస్ఐలు చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో నర్సరీలను సందర్శించిన ఎంపీడీవో పద్మజ



జూలపల్లి, ప్రభాతవార్త : జూలపల్లి మండలంలోని నాగులపల్లి, భీమలపేట, తేలుకుంట గ్రామాలలో గురువారం రోజున పలు నర్సరీల పనులను ఎంపీడీవో పద్మజ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం సీజన్‌కు సరిపడా మొక్కలను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, 100 శాతం పనులు పూర్తి చేయాలన్నారు. మొక్కల పెంపకం తీరును నర్సరీల అభివృద్ధిని పరిశీలించారు. ఈ మొక్కలను క్రమం తప్పకుండా మీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు సంతోష్, సంధ్య, కిరణ్, ఏపివో సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**-డిఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్**



రామగిరి-ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లాలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. 266 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని గ్రామాలలో ఉపాధి పనులు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం 20వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి వేతనం తక్కువగా వస్తుందని ఇక్కడ పనితీరు మెరుగుపరచాలని, వేతనాలు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పని జరిగే ప్రదేశాలలో త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని, ఎండ తీవ్రత తగలకుండా చిన్న డేరాలు ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పీడీ వెంట ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్లా అఖిలా, లింగాల సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి పాల్గొన్నారు.

## న్యాయశాఖ కార్యదర్శికి సన్మానం



రామగిరి-ప్రభాతవార్త: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల తిరుపతి ఇటీవల న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టగా గురువారం కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. గ్రామానికి చెందిన తిరుపతి ఉన్నత పదవులలో ఉండడం చాలా సంతోషకరమని, గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. గ్రామ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## మహిళలకు అండగా షీ టీం.. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

షీ టీం, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన.



తిమ్మాపూర్, ప్రభాత వార్త: మహిళలకు షీ టీంలు అండగా ఉంటాయని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ అన్నారు. సీపీ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో షీ టీం పనితీరు, సైబర్ మోసాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షీ టీం సీఐ శ్రీలత మాట్లాడుతూ... బాలికలు, మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీం నుసంప్రదించాలని సూచించారు.

**చదువుపై దృష్టి పెట్టాలి....**

ప్రస్తుత సమాజంలో చిన్న వయస్సులోనే ప్రేమ అనే ట్రాక్‌లో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఏసీపీ వెంకట రమణ సూచించారు. పిల్లలను తల్లిదండ్రులు తరుచు గమనించాలన్నారు. విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థినులు, యువతులు, మహిళలు లైంగిక వేదింపులు ఎదురైతే షీ టీం ను సంప్రదించాలని తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీం నంబర్ 8712670759 ద్వారా పిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎస్.ఐ చేరాలు, పోలీస్‌సిబ్బంది, వాగేశ్వరీ కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గా తాళ్ళ తిరుపతి



రామగిరి-ప్రభాతవార్త: కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామపంచాయతీ పరిధిలోని తెనుగుపల్లె గ్రామానికి చెందిన తాళ్ళ తిరుపతి డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మత్స్య కారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడతానని వెల్లడించారు. తన నియామకానికి ప్రధానంగా కృషి చేసిన కమాన్‌పూర్, రామగిరి మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు, సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా మత్స్యకార పారిశ్రామిక సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జిల్లాలోని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూ.. గీత కార్మికుడు మృతి



మెటుపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:- మెటుపల్లి మండలం, ఆత్మ నగర్ గ్రామానికి చెందిన చిలివెరి రాజమల్లయ్య గత నెల 22న తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడగా... కాళ్ళు విరిగి తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెర్లవెళ్ళి రాజేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, సర్వైపాపన్న మెటుపల్లి మండల అధ్యక్షులు ఎపూరి శ్రీనివాస్ గౌడ్, గౌడ్ సంఘం మండల అధ్యక్షులు జుంగుల మారుతి గౌడ్ చిలివరి విజయ్ గౌడ్‌లు కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణ రావు



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ముద్దసాని వెంకటసాయి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు రమేష్, సరిత, మొండమ్మ, కుమారస్వామి, క్రాంతి లను, అలాగే ఇందుర్తిలో శంకరమ్మ కుటుంబ సభ్యులు, కుమారుడు రామచంద్రం, శంకరయ్య లను గురువారం రాత్రి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బోడకుంట శంకర్, తీర్థాల వీరయ్య, గడిగొప్పుల సంతోష్, గడిగొప్పుల నరేష్, నాగవల్లి జగదీశ్వర్, తాళ్ళపల్లి సునీల్, అసంశెట్టి నగేష్, చింతం రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రి దుద్దిళ్ళ పరామర్శ



రామగిరి-ప్రభాతవార్త: మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుని తల్లి రొడ్డ లక్ష్మి ఇటీవలె మరణించగా గురువారం వారి దశదినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ.శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పాల్గొని లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రొడ్డ బాపు ను మరియు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మంథని మున్సిపల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

**- ఎన్నికల కోడ్‌కు ముందే రూ.22కోట్లు మంజూరు - రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటి అభివృద్దికి తనవంతుగా పూర్తిస్థాయిలో సహాయసహకారాలు అందించి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెలుతామని రాబోయే రోజుల్లో ప్రజలు కోరుకునే విధంగా నీతివంతమైన పరిపాలన ప్రజలు అందించాలని మంథని మున్సిపల్ ఎక్స్ అఫిషీయల్ సభ్యుడు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య కౌన్సిలర్లతో పాటు హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ను కలసి తమ ఎన్నికకు పూర్తిస్థాయిలో సహాకరించినందుకు వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని మున్సిపల్ అభివృద్ధికిగాను పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందు ప్రభుత్వం నుండి రూ. 22 కోట్లు మంజూరైయ్యాయని ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఈ నిదులతో యుద్ధప్రాతిపదికన పాలకవర్గం పనులు పూర్తి చేయాలన్నారు.. అదేవిధంగా గతంలో లా కాకుండా ప్రజలు కోరుకునే విధంగా చైంపర్సన్, వైస్‌చైర్మన్ ఆదర్శవంతమైన పరిపాలన అందించి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచేవిధంగా కొత్త పాలకవర్గం కృషిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, డిసిసి అధికార ప్రతినిధి మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్, ముస్కుల లోకేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## చెక్ పోస్టు వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు

మొదటి పేజి తరువాయి..



రామగుండం పోలీస్ కమిషనర్ గోదావరిఖనిలోని గోదావరి బ్రిడ్జీ వద్ద చెక్ పోస్టు, జైపూర్ పోలీస స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్టు వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. 50వేల రూపాయలకంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు సబ్మిట్ చేయాలని సిపి తెలిపారు. చెక్ పోస్టు దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావాల్సిన అవసరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సిపి వెంట గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, సిఐ ఇంద్ర సేనా రెడ్డి తదితరులున్నారు.

## చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావ్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ రిజిస్టర్, వాహనాల తనిఖీ రిజిస్టర్ తనిఖీ చేశారు. అనంతరం చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ చెక్ పోస్టు వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. అక్రమ మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే.. దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ వెంట సిఐ సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

**వార్త కథనానికి స్పందన**

## ప్రభుత్వ భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలంలో 176 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూములను చందుర్తి రెవెన్యూ అధికారులు గురువారం పరిశీలించారు. ఈ నెల 21వ తేదీన కరీంనగర్ వార్త దినపత్రిక ఎడిషన్‌లో 'కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు' చోద్యం చూస్తున్న అధికారులు అనే వార్త ప్రచూరణ కాగా, స్పందించిన తహశీల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను సంఘటన స్థలానికి పంపి వివరాలను సేకరించారు. 176 సర్వే నెంబర్‌లో చాలా మంది అప్పటి పట్టేదారు పాసు పుస్తకాలు పొందారు. కానీ ఆన్‌లైన్‌లో లేరని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కోట్లాది రూపాయల విలువగల ప్రభుత్వ భూములను చాలా మంది కబ్జా చేయడంతో కబ్జా వార్త 'వార్త' దినపత్రికలో ప్రచూరణ కావడంతో భూ కబ్జాదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అక్రమంగా భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పోలీస్ అధికారులు నిజాయితిగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**



**చొప్పదండి ప్రభాతవార్త:** కరంనగర్ కమీషనరేట్ రూరల్ డివిజన్ లో గల చొప్పదండి పోలీస్‌స్టెషన్‌ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనికి చేశారు. పోలీస్ స్టేషన్‌లో గల పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెల్సుకున్నారు త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్బంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులంతా నిజాయితీగా, నిస్పక్షపాతంగా పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్‌స్టెషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరూ విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలుపాలని అన్నారు. రౌడీషీటర్లు హిస్టరీలతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆదారంగా బాద్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండోవర్ చేయాలని అన్నారు. సామాజిక మాద్యమల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని కూడా బైండోవర్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక సన్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. విదుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ గౌడ్, చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంటు గెలుపుకోసం కృషి చేయాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని బిసి సంక్షేమశాఖ రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ధర్మపురం పుణ్యక్షేత్రంలో లక్ష్మినర్సింహస్వామి కళ్యాణోత్సవంకు వెళ్తున్న ఆయన చొప్పదండిలో కార్యకర్తల కోరిక మేరకు ఆగి వారితో మాట్లాడారు. ఈ సందర్బంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, బొడిగే శ్రీనివాస్‌గౌడ్, కల్లపల్లి కనకయ్య, గుర్రం హన్మంతరెడ్డి, దూస కైలాసం, బొడిగె తిరుపతి గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, కళ్యాణపు శ్రీనివాస్, చిల్లా శంకర్, తదితరులు పాల్గోన్నారు.

## సిఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30లోగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఖరీఫ్ 2023-24 గాను సిఎంఆర్ రైస్ డెలీవరిని ఏప్రిల్ 30లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30లోగా పూర్తి చేయాలని, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమ్‌కుమార్, జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డిటిసిఎస్ రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3ని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఓసిపి 3 వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఉత్పత్తి మెరుగుదలకు చేపట్టాల్సిన పనులపై ఏరియా అధికారులకు తగు సూచనలు చేశారు. వార్షిక లక్ష్యాల సాధనకు మిగిలి ఉన్న 10 రోజులను ప్రణాళికబద్ధంగా ఉపయోగించుకొని యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ అన్నారు. వారి వెంట ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, ఎస్ఇ పవర్ సిస్టం నర్సింహులు, సర్వే అధికారి చంద్రమౌళి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్‌లతోపాటు ఇతర అధికారులున్నారు.

